ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 23, జూన్ 2025 16 పేజీలు



9వ పేజీలో...

## ఉద్యోగులకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ఇవ్వండి మంత్రులకు

ఏలూరు శ్రీనివాస్ రావు







ఉద్యమాల గుమ్మం

ఖమ్మంలో చతురతే కీలకం..

వేగం... ఉదాసీనత కూడా ప్రతిబంధకమే..

సమయస్ఫూర్తి, కలుపుగోలు తనంతో ముందడుగు వేయాలి..

దూకుడు స్వభావం కలిగిన ఐఏఎస్‌గా పేరున్న అనుదీప్‌పై సర్వత్రా ఆసక్తి

# కలెక్టర్ అనుదీప్ నెత్తిన.. ముళ్ల కిరీటం


## ముగ్గురు మంత్రుల జిల్లాలో నూతన కలెక్టర్‌కు పరీక్ష

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో పనిచెయ్యాలంటే చాలా వరకూ ఓర్పు, సహనం అవసరం.. ఇది చాలా పవిత్రమైన నేల.. మీ రంతా నా తోటి ఉద్యోగులే కదా..? మిమ్మల్ని సస్పెండ్ చేసినా, నోటీసులు ఇచ్చినా, సర్వీస్ నుండి టర్మినేట్ చేసినా నాకే కదా తరువాత

2 లో..

చర్ల, ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక అటవీ రక్షకులు మరియు పట్వారీల దోపిడీ మరియు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరియు ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి అంటూ సీపీఐ (మావోయిస్టు) పార్టీ కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా పేరిట ఆదివారం కుంట బ్లాక్‌లోని కుంట, గొల్లపల్లి, కిష్టారాం, చింతగుఫా, పోలంపల్లి, డోర్నపాల్, ఎర్రబోర్, భెజ్జి పోలీస్ స్టేషన్ల అంతర్భాగాలలో పనిచేస్తున్న ఫారెస్ట్ గార్డులు, పట్వారీలను హెచ్చరిస్తూ లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది...





# గిరిజన ప్రజలను దోచుకుంటున్న పట్వారీలు, ఫారెస్టు గార్డులు

- పట్వారీల వ్యవస్థను బలపరుస్తున్న విష్ణుదేవ్ ప్రభుత్వం - అణచివేతకు గురైన ప్రజలు ప్రజా ఉద్యమాన్ని, ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి

- మావోయిస్టు పార్టీ కుంట ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా

బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్సల్ నిర్మూలన, అభివృద్ధి పేరుతో పోలీసు శిబిరాలు/పోలీస్ స్టేషన్లను తెరిచి రోడ్డు వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నాయని, మరోవైపు, అటవీ రక్షకులు, పట్వారీలు లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల్లోకి ప్రవేశించి,

2వ పేజీలో...



ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు..

మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం




2 లో..

# ప్రారంభమైన పరిశీలన

ఖమ్మం ప్రభాతవార్త : గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు. మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు.

# కలెక్టర్ అనుదీప్ నెత్తిన ముళ్ల కిరీటం..

**ఖమ్మం బ్యూరో, ప్రభాత వార్త:**

ఖమ్మం జిల్లాలో పనిచెయ్యాలంటే చాలా వరకూ ఓర్పు, సహనం అవసరం.. ఇది చాలా పవిత్రమైన నేల.. మీ రంతా నా తోటి ఉద్యోగులే కదా..? మిమ్మల్ని సస్పెండ్ చేసినా, నోటీసులు ఇచ్చినా, సర్వీస్ నుండి టర్మినేట్ చేసినా నాకే కదా తరువాత బాధ.. ఒక అధికారి విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదంటే దానికి బాధ్యుడు కలెక్టరే కదా..? అలాంటప్పుడు మిమ్మల్ని ఎందుకు సస్పెండ్ చేయాలి..మీ పని మీరు చేసేలా చేస్తే సరిపోతుంది కదా..? ఈ మాటలు పూర్తి కాకముందే రెండు నిమిషాల పాటు అక్కడున్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల కండ్లల్లో ఆనంద బాష్పాలు రాలాయి.. అంతేకాదు.. అప్పటి దాకా ఆ మాటలు చెపుతున్న అధికారివైపు ఆసక్తిగా చూస్తున్న వందలాది మంది అధికారుల చేతులు ఉన్న పళంగా కలిసి పోయి సుమారు రెండు నిమిషాల పాటు కరతాళ ధ్వనులతో ఆ సభా ప్రాంగణం మొత్తం హోరెత్తిపోయింది. ఇంతకూ తన తోటి ఉద్యోగుల గురించి ఇంత విలువైన పలికింది ఎవరనేగా మీ సందేహం.. సరిగ్గా రెండు రోజుల కిందట ఖమ్మం జిల్లా నుండి బదిలీపై వెళ్లిన కలెక్టర్ ముజామిల్ ఖాన్ తన పదకొండు నెలల 26రోజుల కాలంలో తన తోటి ఉద్యోగులను అక్కున చేర్చుకున్న తీరుకు ఒక చక్కని ఉదాహరణ పై మాటలు. ఒక అధికారి అందులో జిల్లా కలెక్టర్ ఎలా ఉండాలనే దానికి సజీవ సాక్ష్యం ఆ దృశ్యం. ఇంతకూ ఈ మాటలు ఎందుకు గుర్తు చేయాల్సి వచ్చిందటే.. తాజాగా ముజామిల్ ఖాన్ స్థానంలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ కొంత దూకుడు స్వభావం ఉన్న అధికారిగా కొంత చర్చ జరుగుతోంది. ఉద్యమాలకు కేరాఫ్‌గా, ఎంతో చైతన్య వంతమైన జిల్లాగా పేరున్న ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా అందరినీ మెప్పించడం అంత సులువేమీ కాదు కనుకనే ఈ మాటలు గుర్తు చేయాల్సి వచ్చింది. 2017 ఐఏఎస్ బ్యాచ్ టాపర్‌గా తన సత్తా చాటిన అనుదీప్ ఐఏఎస్ ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా రాణించాలంటే అనేక విషయాలపై సమగ్రంగా పట్టు కలిగి ఉండాల్సి ఉంది.ముగ్గురు మంత్రుల జిల్లాలో ముళ్ల కిరీటం లాంటి బాధ్యతలు..ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహనిర్మాణ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రిగా సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇలాంటి జిల్లాలో ఒక కలెక్టర్‌గా దూకుడు సరిపోదు. అలా అని మరీ నెమ్మదిగా ఉన్నా కుదరదు. చాలా వరకూ సమయస్ఫూర్తిగా, ముగ్గురు మంత్రుల మనసు గెలిచేలా పనిచెయ్యడమంటే నిజంగా ఆ పదవి ముళ్లకిరీటమనే చెప్పాలి.

**ముగ్గురు మంత్రుల జిల్లాలో నూతన కలెక్టర్‌కు పరీక్ష..**

**ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో చతురతే కీలకం..**

**వేగం... ఉదాసీనత కూడా ప్రతిబంధకమే..**

**సమయస్ఫూర్తి, కలుపుగోలు తనంతో ముందడుగు వేయాలి..**

**దూకుడు స్వభావం కలిగిన ఐఏఎస్‌గా పేరున్న అనుదీప్‌పై సర్వత్రా ఆసక్తి**

అంతేకాదు జిల్లాలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉద్యోగులు, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల ప్రజలు చాలా చైతన్య వంతంగా ఉంటారు. ఇలాంటి జిల్లాలో ప్రజలకు, ముఖ్యంగా పేదలకు సంక్షేమం అందించడం చాలా బాధ్యతతో కూడుకుని ఉంది. సంక్షేమం అందించడంలో పొరపాట్లు జరిగినా, అలసత్వం చోటు చేసుకున్నా, ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్లు రాలేదనీ, రైతు భరోసా రాలేదనీ, రేషన్ కార్డులు లేవని, చాలా మంది నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రుల నియోజకవర్గాల్లో ఏమాత్రం తేడాలు వచ్చినా కలెక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. అధికారులను సమన్వయ పరచడం కూడా చాలా కీలకమైన విషయమనే చెప్పాలి. వ్యవసాయ సీజన్‌లో సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నకిలీ విత్తనాలు, ఇలా చాలా అంశాల్లో జాగరూకత కలిగి ఉండాలి. వేసవిలో తాగునీరు, చలికాలంలో పంటలు ఇలా మూడు కాలాల్లోనూ ఒక విధంగా చాలా సమయస్ఫూర్తిగా ఉండాలి. లేకుంటే రైతులు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతాయి. కలెక్టరేట్లు ముట్టడికి పిలుపునిస్తాయి. అందుకే ముందుకెళ్లినా, వెనక్కి తగ్గినా కొంత ఇబ్బందే. అందుకే సమయస్ఫూర్తిగా ఉండాల్సి ఉంటుంది. అధికారులను పనిచేయించడంలో పెద్ద దిక్కుగా ముగ్గురు మంత్రులు మెచ్చేలా పనితీరుతో ఆకట్టుకోవడం అంత సులువు కాదు. అందుకే నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన మేధస్సుకు పదును పెట్టాల్సిన సమయం వచ్చింది. తన మార్క్‌తో జిల్లా పాలనను అందరూ మెచ్చేలా వందకు వంద మార్కులు వచ్చేలా కృషిచేయాలని కోరుకుందాం.

# ప్రారంభమైన పరిశీలన

**ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు**

**మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం**

**ఖమ్మం ప్రభాతవార్త :** గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు. మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవ డంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ధరణి పోర్టర్ను బంగాళాఖాతంలో పడేసి భూభారత చట్టాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం ధరణి పోర్టల్ ను రద్దుచేసి ఈ సంవత్సరం ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించారు. ముందుగా రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా భూభారతి పోర్టల్ అమలుకు శ్రీకారం చుట్టారు. జూన్ 3 నుంచి 20 వరకు అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి వచ్చిన దరఖాస్తులన్నీ వెంటనే ఆన్లైన్లో నమోదు చేశారు. కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిష్కారం పై అధికారులు దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లాలో భారతి దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. 15 ఆగస్టు నాటికి రైతుల సమస్యల న్నీ పరిష్కరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు. మండల స్థాయిలో కేటగిరీల వారీగా విభజన చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో ఆగస్టు 15 నాటికి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. 15 రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఎక్కువగా సర్వే నెంబర్ల మిస్సింగ్, అసైన్డ్ భూములు సమస్య, పెండింగ్ ముటేషన్, ఫౌతి సమస్యల దరఖాస్తులు అధికంగా వచ్చాయి. భూభారతిలో ఆప్షన్స్ సిద్ధం చేసి ఉంచారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగానే సమస్యలు పరిష్కా రము కానున్నాయి. అయితే సాదా బైనామాలకు సంబంధించి అంశము హైకోర్టులో పెండింగ్లో ఉంది. దీంతో సాదా బైనామాల సమస్యను పక్కకు పెట్టి మిగిలిన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సాదా బైనమాలలో హైకోర్టు ఉత్తర్వుల ప్రకార ము చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాలలో అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మిగిలిన దరఖాస్తుల ను రైతుల వద్ద ఉన్న భూమి డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్క రించనున్నారు. చిన్న చిన్న సమస్యలను మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో పరిష్కరించి ఆ తర్వాత ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఆర్డీవో స్థాయిలో ముటేషన్ ఫౌతి లను పరిష్కరిస్తారు. అంతకంటే పెద్ద సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిశీలిస్తారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే హైదరాబాద్ సిసిఎల్ కు పంపుతారు. మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రికార్డులను పరిశీలిస్తారు. అందుకు అనుగుణంగా సమస్యలు పరిష్కరిస్తారు. రెవెన్యూ బృందాలు గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తారు. సాదా బైనామా లకు సంబంధించి సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. సంవత్సరాల తరబడి భూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభారతితో తెరపడనుంది. భూభారత సదస్సు లు ఈనెల 20న ముగిసినట్లు దరఖాస్తుల పరిశీలన ఈనెల 21న ప్రారం భమైనట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపా రు. రాష్ట్రంలో నెల 20 వరకు 32 జిల్లాల్లో భూభారతి రెవెన్యూ సదస్సు లు నిర్వహించినట్లు తెలిపారు. పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతుల కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారత్ చట్టాన్ని తెచ్చామని మం త్రి పేర్కొన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారము చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన సదస్సుల్లో 8. 58 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 561 మండలాల్లో 10,239 రెవెన్యూ సదస్సు లు నిర్వహిం చగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి అధికారులతో నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. మూడు విడతల్లో 593 మండ లాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొ న్నారు. ఆగస్టు 15 నాటికి భూ సమస్యలన్నీ పరిష్కరించాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# గిరిజన ప్రజలను దోచుకుంటున్న పట్వారీలు, ఫారెస్టు గార్డులు

**- పట్వారీల వ్యవస్థను బలపరుస్తున్న విష్ణుదేవ్ ప్రభుత్వం**

**- అణచివేతకు గురైన ప్రజలు ప్రజా ఉద్యమాన్ని, ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి**

**- మావోయిస్టు పార్టీ కుంట ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా**

**చర్ల, ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక అటవీ రక్షకులు మరియు పట్వారీల దోపిడీ మరియు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరియు ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి అంటూ సీపీఐ (మావోయిస్టు) పార్టీ కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా పేరిట ఆదివారం కుంట బ్లాక్‌లోని కుంట, గొల్లపల్లి, కిస్టారం, చింతగుఫా, పోలంపల్లి, దోర్నపాల్, ఎర్రబోర్, భెజ్జి పోలీస్ స్టేషన్ల అంతర్భాగాలలో పనిచేస్తున్న ఫారెస్ట్ గార్డులు, పట్వారీలను హెచ్చరిస్తూ లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది... బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్సల్ నిర్మూలన, అభివృద్ధి పేరుతో పోలీసు శిబిరాలు/పోలీస్ స్టేషన్లను తెరిచి రోడ్డు వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నాయని, మరోవైపు, అటవీ రక్షకులు, పట్వారీలు లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల్లోకి ప్రవేశించి, పోలీసు బలగాలను ఉపయోగించి సామాన్య ప్రజల నుండి డబ్బును దోచుకుంటు న్నారని, పట్వారీలు గ్రామం నుండి గ్రామానికి వెళ్లి 40 సంవత్సరాలుగా మూసివేయబడిన భూమి నుండి డబ్బును వసూలు చేస్తున్నారని, కొత్త పట్వారీని నిర్మించడం పేరుతో డబ్బును దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల, భేజ్జి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బందర్‌పదర్, రామనగరం, పొంటా భేజ్జి వంటి గ్రామాల్లోని భూములను కొలిచి డబ్బులు వసూలు చేశారని, అటవీ రక్షకుడు వెదురు,అడవులను నరికి గ్రామసభ అనుమతి లేకుండా రవాణా చేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. ఒకరి భూమిని, అడవులను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బెదిరిస్తున్నారని, మొత్తంమీద, గిరిజనులు స్థానికుల నుండి శిక్షగా డబ్బు, మద్యం, కోడి, మేక, పందిని కూడా డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ స్వానభ్రంశం, దోపిడీ, అణచివేత పేదలలో ఆగ్రహాన్ని సృష్టిస్తోందని,అందువల్ల, పైన పేర్కొన్న అన్ని రకాల దోపిడీ, అణచివేత మరియు నిరంకుశత్వాన్ని మా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) కొంటా ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. అటవీ గార్డులు, పట్వారీల దోపిడీ,దోపిడీకి వ్యతిరేకంగా సామూహిక ఉద్యమం, ప్రతిఘటనను తీవ్రతరం చేయాలని, నీరు, అడవి, భూమిని కాపాడటానికి మరియు ఆత్మగౌరవ జీవితాన్ని గడపడానికి మరియు వర్గ పోరాటంలో భుజం భుజం కలిపి ముందుకు సాగాలని అన్ని అణచివేతకు గురైన విజ్ఞప్తి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి విష్ణు దేవ్ సాయి ప్రభుత్వానికి, అటవీ గార్డులు, పట్వార్ల దోపిడీకి వ్యతిరేకంగా సామూహిక ఉద్యమం, ప్రజా ప్రతిఘటనను నిర్వహించండి అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

## అమరజీవుల త్యాగాలు ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

**నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త**

అమరజీవుల త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని సమసమాజ స్థాపననే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సభ్యుడు అమరజీవి కుక్కల యాకయ్య సంతాప సభ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టటం చనిపోవడం సహజమైనప్పటికి కష్టజీవుల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితీగా ఎర్ర జెండా పట్టుకొని కృషి చేసి కడవరకు జీవించిన అమరవీరులకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, కుటుంబ బాబురావు, వంగాల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, దామ సాంబయ్య, మోటం సురేష్, బండారి మల్లేష్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి

## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో హామీఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆహామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంలోనైనా ప్రభుత్వం హామీ మేరకు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300నుండి 800కి పెంచే ప్రతిపాదనలకి సంబంధించిన ఫైల్ గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ తరచూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి పూలే విదేశీ విద్యా జ్యోతి పథకానికి సంబంధించిన ఫైల్ పై సంతకం చేయాలని డిమాండ్ చేశారు.

**- సంచార జాతులకు అన్యాయం..: డాక్టర్ పాలడుగుల సురేందర్ (బిసి నాయకులు)**

బీసీల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబీసీ ల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని బీసీ నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ విమర్శించారు. ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ లో కానీ సంక్షేమ పథకాలలో కానీ సంచార జాతులకి అన్యాయం జరుగుతుంది మరియు వారికి చేరటం లేదు కాబట్టి సంచారజాతులను ఆదుకునే విధంగా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**- తప్పులతడక కులగణనతో బీసీలకు అన్యాయం..: డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ (బీసీనాయకులు)**

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని అమలు చేయకుండా బీసీలను మోసగిస్తుందని బీసీ నాయకులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ అన్నారు. తప్పుల తడక కులగణనతో బీసీలకు అన్యాయం చేసిందని, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు సాధించడంలో వైఫల్యం చెందిందన్నారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా మోసం చేసిందని మంత్రివర్గంలో ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించి ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉద్యమాల ద్వారా ఎలాగైతే దేశవ్యాప్తంగా కుల గణన సాధించామో భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే బీసీ సమస్యలను పరిష్కరించుకుందామని బీసీల డిమాండ్లను సాధించుకుందామని దీక్షా శిబిరంలో బీసీ నాయకులు తీర్మానించారు.

బీసీల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో బిసి నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, బండి డేనియల్, నేదునూరి రాజమౌళి, బుట్టి శామ్ యాదవ్, దారా జనార్ధన్, ఆకారపు మోహన్, కేడల ప్రసాద్, తాడిశెట్టి క్రాంతి, రాచకొండ ప్రవీణ్, వేణుమాధవ్ గౌడ్, డాక్టర్ తండు నాగయ్య, వంగపండ్ల నరేందర్, డాక్టర్ శ్రీనివాస్, కృష్ణకుమార్, హైమావతి బేబీ, డాక్టర్ విజయ్ ప్రకాష్, శ్రీధర్, దామోదర్ గోగికార్, రవీందర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన గిరిజన బాలబాలికలు

## నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన గిరిజన బాలబాలికలు

*సంగెం, జూన్ 22, ప్రభాతవార్త*

పూర్వకాలం నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన బాలబాలికలు వివరాల్లోకి వెళితే పూర్వకాలం నాటి వ్యవసాయ పనిముట్లు కాని





నాటి వ్యవసాయం కాని ఆటపాటలు వివిధ రంగాల కళాసంప్రదాయాలు మరెన్నో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆయా కులమతాల సాంప్రదాయాలలో ఇందులో కొన్ని సాంప్రదాయాలు కనుమరుగు అవుతూ వస్తున్నాయి. నాటి సాంప్రదాయాల్లో భాగంగా పూర్వికులు గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగించే కప్పతల్లి ఆట నాడు ఈ కప్పతల్లి ఆటను ఎందుకు ఆడుకునేవారంటే వర్షాలు కురియని ఎడల కరువు కాటకాలు ముంచుకస్తున్న తరుణంలో పొలాల్లో వేసిన విత్తనాలు వర్షాలు లేక ఎండిపోతున్న తరుణంలో నాడు గ్రామీణ ప్రాంతాల రైతు కుటుంబాలు అల్లాడి పోతున్న సమయంలో చిన్నపిల్లలచే కప్పతల్లి ఆట ఆడించే విధాన పరంగ ఒక రోకలి బండ మధ్యలో ఒక తెల్లని కొత్త వస్త్రంలో కప్పని కట్టి దానికి వేప ఆకులు కట్టి గ్రామని వీదుల గుండా తిరుగుతూ బొడ్రాయి దేవతలకు, శివాలయంలో గల లింగాలకు బిందెలతో జలార్చన చేసేవారు. అదేవిధిగా చిన్నపిల్లలతో జాలువారే బండపై బండపాషం పోసి వారిపై నాలికతో అద్దించేవారు. పెద్దవారైతే మహిళలు, పురుషలతో కలిసి మధ్యలో నీళ్ల బిందెపెట్టి అదులో వేపకొమ్మలు పెట్టి పసుపు కుంకుమలు చల్లి వర్షాలు కురియాలని సకల దేవతల పేర్లతో వర్ణించుకుంటూ పాటలు పడుతూ ఉయాల ఆటలు ఆడేవారు. ఈ సాంప్రదాయంలోనే భాగంలో వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి రెవిన్యూ పరిధిలో గల సోమ్లాతండా గ్రామంలో కనుమరుగు అవుతున్న కప్పతల్లి ఆట సాంప్రదాయాన్ని గుర్తు చేయాలనే నేపథ్యంతోనే సోమ్లాతండా రైతులు చిన్నపిల్లలతో వర్షాలు కురియాలని వారిచే ఆదివారం రోజున గిరిజన సాంప్రదాయంలో భాగంగా చిన్న బాలికల నెత్తిలో గవ్వల జాడి కప్పి వాటిపై నీళ్ల బిందెలు ఎత్తుకొని బాలురతో పొడవైన కర్ర మధ్యలో తెల్లని వస్త్రంలో కప్పని అమర్చి దాని చుట్టు వేప కొమ్మలను కట్టి వారిచే సోమ్లాతండా నుంచి తీగరాజుపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు డప్పు చప్పుళ్లతో అట్లహాసంగా కప్పతల్లి ఆటలు నిర్వహించారు. ఈ కప్పతల్లి ఆటను నాటి పూర్వికులు మంత్ర ముగ్దులను చేసి నాటి సాంప్రదాయాన్ని నేటి తరానికి గుర్తు చేయడంతో ఈ ఆటను చూసే వారికి ఆశ్చర్య చిక్తులను కనబర్చింది. కప్పతల్లి ఆడిన బాలబాలికలు కలిసి అనంతరం స్థానిక దుర్గమ్మ దేవాలయ ప్రాంగణంలో గల శివలింగానికి జలార్చన చేశారు. ఈ కార్యక్రమంలో కప్పతల్లి ఆడిన బాలబాలికలు గుగులోతు సాహిత్య, బానోతు రోజ, బానోతు సిందు, బానోతు మానస, బానోతు అంజలి, బానోతు భరత్, గుగులోతు జగదీష్, మహిళా కుటుంబాల రైతులు బాదావత్ వనిత, బానోతు గంగి, బానోతు సుజాత, గుగులోతు రజిత, బానోతు పీరి, బానోతు సరోజన తదితర మహిళా రైతులు పురుషులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# 4025 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పట్టిక పట్టివేత

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*



నాటు సారాయి తయారీ కి ఉపయోగించే 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక తో పాటు వాటిని తరలించే బొలెరో పికప్ వాహనాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ డీసీ బి.జనార్ధన్ రెడ్డి, ఏసీ బి.గణేష్, ఏఈఎస్ తిరుపతిల ఆదేశాల మేరకు దమ్మపేట సెంటర్, పాల్వంచలో వాహన తనిఖీలు నిర్వహించగా బొలెరో పికప్ వాహనము నందు 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక , 10 లీటర్ల నాటు సారాయి, 2 సెల్ ఫోన్ లు, ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్‌హెచ్‌వో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పాల్వంచ లో అప్పగించనైనది.. ఇట్టి తనిఖీలలో ఎస్సై హరి రావు,హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ వెంకట్,హరీశ్, వీరబాబు పాల్గొన్నారు.. మత్తు పదార్థాల రవాణా, వినియోగం గురించి ఏదైనా సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు డయల్ చేసి తెలియజేయగలరు.

# అన్నపై తమ్ముడు కత్తితో దాడి

**- దాడిలో మృతి చెందిన మల్లేష్**

**- పరారీలో నిందితుడు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మృతిని ఫైల్ ఫోటో..

సరిహద్దు భూ తగాదాలతో వరుసకు అన్నదమ్ములు.. అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేయగా ఆ దాడిలో అన్న మృతిచెందిన సంఘటన దుమ్ముగూడెం మండలంలో శనివారం రాత్రి జరిగింది. మృతుడు భార్య దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దుమ్ముగూడెం మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన సవలం మల్లేష్ (30) అనే వ్యక్తిని తమ్ముడు వరుస అయిన సవలం నాగేశ్వరరావు శనివారం రాత్రి కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడు. రక్తపు మడుగుల్లో కొట్టుమిట్టాడుతున్న మల్లేష్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించగా ... అతనిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లేష్ మృతిచెందాడు. గత కొంతకాలంగా ఇరువురికి భూమి సరిహద్దు విషయంలో గొడవలు జరుగుతున్నాయని, సవలం నాగేశ్వరరావు అనే వ్యక్తి తన భర్త మల్లేష్‌ను కత్తితో దాడి చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడని, మృతుడు భార్య అలివేలు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ... హత్యయత్నానికి పాల్పడిన నిందితుడు సవలం నాగేశ్వరరావు పరారీలో ఉన్నాడు. నిందితుడిని త్వరలో పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బూర్గంపహాడ్ ,జూన్ 23, ప్రభాత వార్త:**

ఎస్ జేపీమ్ బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1988-90 ఇంటర్ మీడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాలు నుండీ విద్యార్థులు తరలివచ్చారు. 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు గత జ్ఞాపకాలను పంచుకున్నారు ఉదయం కాలేజీలోని సరస్వతి మాతాకు పూలమాల వేశారు. ఆ తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు 1988 90 బ్యాచ్ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు నలజాల వెంకటరావు అధ్యక్షతన పూర్వ విద్యార్థులు సమావేశమై కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తీర్మానించారు పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు రాబోయే కాలంలో కూడా జరపాలని నిర్ణయించారు ఈ బ్యాచ్ లోని పూర్వ విద్యార్థుల సమాచారాన్ని మరింతగా పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశంలో అప్పటి విద్యార్థి సంఘం నాయకులు




నలజా ల వెంకటరావు, తోటా కోటేశ్వరరావు, రెడ్డెం నరసింహారెడ్డి, ఉమామహేశ్వరరావు, రామ్ లాల్, రామారావు , పి.వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 23 24 తేదీలలో కామ్రేడ్ బండారు చంద్రావు భవన్ సిపిఎం కార్యాలయం నందు జరుగుతాయని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల బాధ్యులు ఈ శిక్షణా తరగతులకు హాజరై జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి చేశారు.. నేడు దేశంలో,రాష్ట్రంలో రోజురోజుకీ మారుతున్న రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. జూన్ 23 ఉదయం పార్టీ విశిష్టత అ ఖిలభారత మహాసభల రాజకీయ తీర్మానం అంశంపై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఏజే రమేష్ పాఠ్యాంశమును బోధిస్తారని,మధ్యాహ్నం నుండి పార్టీ నిర్మాణం పని పద్ధతులపై పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మచ్చ వెంకటేశ్వర్లు పాఠ్యాంశం బోధిస్తారని తెలిపారు.. జూన్ 24 ఉదయం మతోన్మాదం వివిధ తరగతులపై ప్రభావం అనే అంశంపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బండారు రవికుమార్ బోధిస్తారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రాధాన్యత కర్తవ్యాలపై పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుక్య రమేష్ మధ్యాహ్నం క్లాస్ ఉంటుందని అన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఇటీవల అనారోగ్యానికి గురై పలు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధితులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అభాగ్యుల పాలిట వరమని, ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించాలనే మహోన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. భద్రాచలంలోని శిల్పినగర్‌కు చెందిన శిల్పినగర్‌కు చెందిన రహిమకు రూ.18వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-జూలై 09న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**-వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు**

**సారపాక, ప్రభాతవార్త :**

హమాలీ కార్మికులు రేట్లు సమస్యలపై ఆదివారం సారపాక సిఐటియు కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాము అధ్యక్షతన జరిగిన సమావేశం సీపీయం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా హమాలి కార్మికులకి రేట్లు పెంచాలని, వారికి ఇన్సూరెన్స్ బీమా చేయాలని, ఉదయం ఏడు గంటలకు వచ్చి సాయంత్రం ఏడు గంటల దాకా పనిచేస్తున్నామని, కనీసం కూలీ పడట్లేదని హమాలి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, వీరన్న, హనుమంతు, భాష,సతీష్, వెంకటేష్, లక్ష్మణరావు, వెంకన్న, నవీన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి నది వద్ద చోరీ పాల్పడ్డ ఇరువురు బాలుళ్ళు

**-చేధించి పట్టుకున్న జాలర్లు**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు దర్శనార్ధం ఆదివారం విచ్చేసిన భక్తులు గోదావరి నదీ వద్ద స్నానం ఆచరిస్తున్న సమయంలో తమ వాహనంలో ఉన్న బట్టల నుంచి సుమారు రూ.30వేలు కాజేయడానికి ఇరువురు బాలుళ్ళు పాల్పడ్డారు. భక్తులలోని ఒక వ్యక్తి గమనించి అరవగా పారిపోసాగారు. విషయాన్ని గమనించిన సమీపంలో గల గజ ఈతగాడు కరుకు ప్రసాద్, సహచర జాలర్లు పారిపోతున్న బాలుళ్ళను పట్టుకుని డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడ్డ ఇరువురు బాలుళ్ళను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించగా సీఐ నాగరాజు సదరు బాలుళ్ళ తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించారు. మరలా ఇటువంటి ఘటనలకు పాల్పడితే మీపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా గజ ఈతగాడు కరుకు ప్రసాద్‌కు సదరు భక్తులు ధన్యవాదాలు తెలిపారు.




# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ దుమ్ముగూడెం కన్వీనర్, కో.కన్వీనర్‌లు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషాలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, గ్రామపంచాయతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అనంతరం పంచాయతీ కార్యదర్శులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# పెట్రోల్‌బంక్ కల్తీలను అరికట్టాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల లోని పెట్రోల్‌బ oకుల్లో జరుగుతున్న కల్తీలను అధికారులు అరికట్టాలని భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోడి చంటి ఆదివారం ఒక ప్రకటనలో అధికారులను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని పెట్రోల్‌బంకుల్లో వివిధ సమస్యలు నెలకొని ఉన్నాయని, వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చే రైతులపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తుందని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయ అవసరాల రీత్యా రైతులు పంట పొలాలకు వెళ్ళే క్రమంలో పెట్రోల్ కోసం బంకుల వద్దకు వెళ్తే వారిపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తుందని, పెట్రోల్‌బంకులపై జరిగే కల్తీని అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగ భృతి ఇవ్వాలి

**- డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు**

**- పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ**




**ములకలపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం ములకలపల్లిలో ప్రగతిశీల యువజన సంఘం మండల జనరల్ కౌన్సిలింగ్ సభలో ఆయన మాట్లాడరు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా,ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు.కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని,నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ...మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది.యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని,పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సభ కు ఓరుగంటి శీను,వగెల వెంకటేష్ అధ్యక్షత నిర్వహించగా సంఘ మండల కార్యదర్శి పదం లక్ష్మణ్ రావు అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.సంఘ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఈసం అశోక్,పద్దం లక్ష్మణ్ రావు లను ఎన్నుకోవడం జరిగింది.కోశాధికారి కొద్రుం సాయి,ఉపాధ్యక్షులుగా వగ్గెలా వెంకటేష్,సహాయ కార్యదర్శిగా కీసరి బాబురావు,సభ్యులుగా పోడియం కిరణ్ కుమార్,తెలం సోమయ్య మడకం రాజు,ఊకే ఆదినారాయణ,సవాళ్ల శివ తదితరులను కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో యువతరాన్ని ఉద్దేశి సిపిఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,సిఎల్సి జిల్లా కమిటీ సభ్యులు బండారు నాగేంద్రబాబు,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు కల్లూరి పద్మ,నూప సరోజిని యువకులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ వై ఎల్ నాయకులు ఈసం శివ,తానం రాజకుమార్ ఈసం బాలరాజు,ఈసం విజయ్ మరియు కారం బాలరాజు గడ్డం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో స్వయం ఉపాధిని పెంచాలి..

**- డి. ఎస్. పి అబ్దుల్ రెహమాన్ జర్నలిస్ట్ యూనియన్**

**జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్**



**చుంచుపల్లి, జూన్ 22 - ప్రభాతవార్త:**

యువతలో స్వయం ఉపాధిని పెంచే దిశగా నిరంతరం ప్రోత్సహించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రిన్ బోటిక్ మగ్గం వర్క్స్ ను ఆదివారం నాడు ప్రారంభించారు. అతిథులుగా విచ్చేసిన డి. ఎస్. పి రెహమాన్, జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ మగ్గం వర్క్స్ ను ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం యువతలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. వ్యాపారం దినదిన ప్రవర్ధమానమై నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఆసియా, శ్రీహరి లను అభినందించారు కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని లెనినా, జర్నలిస్టు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్ మాజీ ఎంపీటీసీ పూణెం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు యాకూబ్ పాష, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ షేక్ మహబూబి మృతి తీరని లోటు

**- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**- దుగ్గి పాపారాణి, కె.నాగమణి**





**కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ కొత్త లింగాల క్రాస్ రోడ్ ల మధ్యలో జరిగి న రోడ్డు ప్రమాదంలో కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన అంగన్వా డీ టీచర్ షేక్ మహబూబీ మృతి చెంద టం బాధాకరమని సీఐటీయూ జిల్లా నాయకులు కె.నాగేశ్వరావు కె.నరేద్ర,గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి క్రిష్ణ,అం గన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్ష,కార్యదర్శులు దుగ్గి పాపారాణి,కె.నాగమణి అన్నారు.ఆదివా రం మహబూబీ మృతదేహంకు వారు నివాళులర్పించారు.మహబూబీ మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.ఆమె సేవలు మరువలేనివని అన్నారు.మహబూబి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.కుటుంబంలో ఒకరి కి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంగన్వాడి హెల్పర్ కు మె రుగైన,నాణ్యమైన వైద్య సేవలను ఉచి తంగా అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి.రాణి, పుష్ప, తులసి,ఆదిలక్ష్మి,కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హత్యచేసిన మావోయిస్టులు

**చర్ల, జూన్22, ( ప్రభాతవార్త ):**

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాంపురం సంద్రంబోరు గ్రామాలకు చెందిన ఇద్దరు గిరిజనులను ఇన్ఫార్మర్ నెపంతో శనివారం అర్ధరాత్రి మావోయిస్టులు హత్యచేశారు. వీరులో ఒకరు మాజీ దళ సభ్యుడు వెకో దేవయ్య ఆలియాస్ సందీప్ కాగా మరొకరు సున్నం సమ్మయ్య. సందీప్ రెండేళ్ల క్రితం చర్ల పోలీసుల ఎదుట లొంగిపోయాడు. మరొకరు దళ సభ్యుడిగా పని చేసినట్లు సమాచారం.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలి

**- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**


**కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:**



విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జేబీపీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని,2009 లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించాడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009 అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్,వంగా రవిశంకర్,పూణెం మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన 'కాపు'

**కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుక, మనవరాలి వస్త్రాలంకరణ వేడుకకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్స్ రుక్మంగాధర్ బండారి, అంబుల వేణుగోపాల్, రావి రాంబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:**

జూన్23వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నర్సయ్య

**- కమిటీ మోసాలను సహించేది లేదు**

**పాల్వంచ టౌన్, జూన్ 22 – ప్రభాతవార్త:**

పి ఆర్ టి యు టి ఎస్ నూతన జిల్లా కమిటీని ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో వెల్లడించారు..ఈనెల 19వ పాల్వంచలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రకటించిన కమిటీని ఆదివారం అధికారిక కమిటీగా ప్రకటిస్తూ ఆ కమిటీ అధ్యక్షులుగా పూనెం నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ లను ప్రకటిస్తూ విలేకరులకు పరిచయం చేశారు. 14వ తేదీన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో కొందరు అధ్యక్ష కార్యదర్శులుగా ప్రకటించుకోవడం చల్లదంటూ తెల్లదంటూ చెల్లదు అంటూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి ఈనెల 19వ తేదీన అధికారికంగా ప్రకటించిన జాబితాను విలేకరులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.... ఈ నెల 14వ తేదీన శనివారం పాల్వంచ పట్టణ టిటిడి కళ్యాణ మండపంలో జరిగినటువంటి సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అడ్ హక్ పద్ధతిలో జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించడం జరిగినది. 19వ తేదీన అడ్ హక్ పద్ధతిలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా భుక్య భాస్కర్, తేజావత్ రవీందర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కళావతి నియమించడం జరిగింది. పి ఆర్ టి యు టి ఎస్ కు మరో అనుబంధ సంస్థలు గాని సంఘాలు గాని లేవని ప్రకటించారు. గతంలో సస్పెండ్ కు గురి అయిన డి వెంకటేశ్వర్లు తనకు తాను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించుకోవడానికి సరికాదని తెలిపారు. సంఘాన్ని



అడ్డుపెట్టుకొని జిల్లా కేంద్రముగాను పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి కనిష్ట ం గా 5000 నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేశారని, హౌసింగ్ సొసైటీ పేరుతో 1500 చొప్పున 750 మంది ఉపాధ్యాయుల తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం ఉంది. ఇటువంటి మోసాలకు పాల్పడిన వ్యక్తికి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్న రవి మద్దతు తెలపడం సరికాదంటూ రాష్ట్ర కమిటీ తనను కూడా సస్పెండ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ వారు చేసుకున్నటువంటి ప్రకటన పై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రావు,రవీందర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కళావతి రాష్ట్ర కార్యదర్శి చందు, మోహన్ జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, మండల బాధ్యులు,రమేష్, శ్రీకాంత్, శ్రీ రాములు, రమేష్ బాబు, అరుణ,ఉమా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకులై ఎర్రజెండా ఉద్యమాలు ఉద్భవిస్తూనే ఉంటాయి


**- కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్టు లెనినిస్ట్) న్యూడెమోక్రసీ పార్టీ**

**- మావోయిస్టులు ఊచకోతను తక్షణమే నిలిపివేయాలి**

**- శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాలపై డిమాండ్**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 22(ప్రభాతవార్త):**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెనినిస్ట్ నూతన ప్రజాస్వామ్యం జనరల్ బాడీ సమావేశం. అన్నపురెడ్డిపల్లి మండలం కొండాయిగూడెం గ్రామంలో నాయకుడు కుంజా కృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. మావోయిస్టులపై నెలకొన్న ఎన్కౌంటర్ పరిణామాల వైఖరిని. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండించింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు.సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న మావోయిస్టులు ఊచకోతను తక్షణమే నిలిపివేయాలన్నారు.ఎన్కౌంటర్ విరమణను ప్రకటించి.మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మరణించిన రెండో రోజే...ఖనిజాల కంపెనీకి సుమారు 2వేలు57 ఎకరాలు అప్పగిస్తూ...సుమారు 1లక్ష23వేలు చెట్లను నరకడానికి పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చిందంటే !. ఆదివాసీలను ప్రకృతి ఒడి నుంచి దూరం చేసేందుకు కుట్రపన్నేరనిపిస్తోందన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు,పిసా యాక్ట్,అటవీ హక్కులు చట్టాలను తుంగలోకి తొక్కి



కార్పొరేటు సామ్రాజ్యవాద శక్తులకు తాకట్టు పెడుతున్నట్లు అర్థమైతోందన్నారు.నూతన అటవీసంరక్షణ నియమాల పేరుతో అడవిలో దాగివున్న 89 రకాల ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులైన అదాని,అంబానీ,అమిత్షా లకు తాకట్టు పెట్టడం కోసం ఆపరేషన్ కగార్ను తీసుకు వచ్చిందన్నారు.ఆదివాసీలు అటవీ భూమిని నమ్ముకుని బ్రతుకుతున్నారని.ఏరోజు అటవీని ధ్వంసం చేయలేదని.అటవే జీవనాధారంగా జీవిస్తున్నారన్నారు. గ్రామాల్లో విద్యా, వైద్యం, త్రాగునీరు,విద్యుత్,రోడ్డు రవాణా, సాగునీరు,నిరుద్యోగ సమస్యలు.పేదవాడికి గిట్టుబాటు ధర రానంతవరకు ప్రశ్నించే గొంతుకులై ఎర్రజెండా ఉద్యమాలు ఉద్భవిస్తూంటాయన్నారు.తక్షణమే ఎన్కౌంటర్ను ఆపి.ఆరెస్టు చేసిన నాయకత్వాన్ని విడుదల చేయాలని.ఆదివాసీలపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సత్తుపల్లి డివిజన్ నాయకులు సత్యనారాయణ, సవాల్ ఆదినారాయణ, వంక సురేష్, దుబ్బ వెంకటేష్, మడివి చంద్రం, కారం వెంకటేశ్వర్లు, గాంధీ, లక్ష్మి, జయమ్మ, నరసమ్మ, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, జూన్ 22 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అన్నప్రాసనలు, బోనాలు సమర్పించుకున్నారు. క్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావులు పర్యవేక్షించారు.



## పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన సీతక్క

**కొత్తగూడెం టౌన్, జూన్ 22 – ప్రభాతవార్త:**

రామవరం ప్రాంతానికి చెందిన వెంపటి ఉప్పలయ్య, పతంగి రాజారాం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి దశదినకర్మ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపుసీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కన్నీటి పర్యంతమవుతున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.






## గెల్లు శ్రీనివాస్‌ను కలిసిన జూపెల్లి దుర్గాప్రసాద్

**పాల్వంచ టౌన్, జూన్ 22 – ప్రభాతవార్త:**



బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్వీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ అనంతరం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం బలోపేతం చేయాలని విద్యార్థుల తరఫున బలంగా నిలబడాలని రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పోరాడే అంశాలపై తీసుకోబోయే కార్యచరణ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు విద్యార్థి నాయకుల సమస్యలు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరేవరకు విద్యార్థుల తరఫున పోరాడుతూనే ఉంటామని ప్రతి ఒక్క విద్యార్థికి అండగా ఉంటామని తెలియజేశారు.

## జనహిత ఫౌండేషన్ చేయూత

**పాల్వంచ టౌన్, జూన్ 22 – ప్రభాతవార్త:**



పాల్వంచ లో ఉన్నటువంటి జనహిత ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారము రోజున అశ్వారావుపేట మండలము, నందిపాడు గ్రామంలో ఉన్నటువంటి సౌలం కాంతారావు గత ఆరో నెలలుగా గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. భార్య సమ్మక్క కాంతారావు ఇద్దరు కూలి పనికి వెళ్తేనే ఇల్లు గడుస్తుంది కాంతారావు అనారోగ్య కారణంగా సమ్మక్క కూడా తనను చూసుకోవటానికి ఇంటి వద్దనే ఉంటూకూలి పనికి వెళ్లడం లేదు ఇల్లు గడవడం కష్టంగా ఉంది హైదరాబాదు హాస్పిటల్ కి వెళ్లి రావటానికి కూడా వారి దగ్గర రవాణా చార్జీలు కూడా లేవు చాలా కష్టంగా ఉంది అని చెప్పారు వార్తలలో వచ్చిన కథనాలు విని జనహితా ఫౌండేషన్ సభ్యులుచలించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది జనహితా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేరా శ్రీలక్ష్మి స్వయంగా వారిని ఇంటికి వెళ్లి కలిసి వారికి సహాయం చేయడం జరిగినది.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 22 – ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు మనుమడు, మనుమరాలు దోతీ, ఓణీలు కార్యక్రమంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు, మాజీ గ్రంధాలయ ఛైర్మెన్ దిండిగల రాజేందర్, బి.ఆర్.ఎస్. నాయకులు వనమా రాఘవేంద్ర రావు పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనమా వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ మాజీ ఎంపీపీలు భూక్య సోనా బాదావత్ శాంతి, ఎస్కె అన్వర్ పాషా, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ వినోద్, పాల్వంచ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం సుజాతనగర్ మండల బీఆర్ఎస్ సయ్యద్ అహ్మద్ పార్టీ కార్యదర్శి సత్యనారాయణ అమ్ముల వేణు మేకల నాగబాబు తుంపూరి ప్రసాద్ నక్క మధు పూర్ణ బొందుగుల శ్రీధర్ కన్ని బాచి శివ అశోక్ రమాకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలు గ్రామాలకు బస్సు సర్వీసులు ప్రారంభం

**-వార్త కథనానికి స్పందన**

*చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి అధికారులు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం పూర్తి బస్సు కోసం ఎదురుచూపు అంటూ ఇటీవలే వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెలిసిందే. మండలంలోని పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, లింగగిరి మార్గాలలో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశారు. కాగా ఆయా మార్గాలను పరిశీలించిన నర్సంపేట ఆర్టీసి అధికారులు బస్సు సర్వీసులకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు నర్సంపేట ఆర్టీసి డిపో నుండి చెన్నారావుపేట తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట, బోజర్వు మీదుగా గూడూరు వరకు ఒక సర్వీసు అలాగే నర్సంపేట డిపో నుండి చెన్నారావుపేట, జల్లి, ఎల్లాయిగూడెం, పాపయ్యపేట, పదహారుచింతల్‌తండా,






గుండెంగ నాగారం మీదుగా కేసముద్రం వరకు మరో బస్సు సర్వీసును ప్రారంభించారు. అలాగే చెన్నారావుపేట నెక్కొండ మీదుగా ఇనుగుర్తి, నెల్లికుదురు సర్వీసు సైతం ప్రారంభమైంది. దీంతో మండలంలో లింగగిరి మార్గంలో మినహా మిగతా అన్ని రూట్లల్లో ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. కాగా రోడ్ల నిర్మాణం పూర్తయి బస్సు సర్వీసులు తిరుగుతుండటంతో ఆయా మార్గాల్లో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే లింగగిరి మార్గంలో సైతం బస్సు సర్వీసు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**-త్వరలోనే అన్ని మర్గాల్లో బస్సు సర్వీసులు...**

**-డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి**

చెన్నారావుపేట మండలమే కాక నర్సంపేట డిపో పరిధిలోని అన్ని రూట్లల్లో సాధ్యమైనంత వరకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తామని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమన్నారు. దీనికి ప్రయాణికులు సైతం సహకరించి ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



*నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త*

ఇందిరమమ్మ ఇండ్లకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. మండలంలోని చంద్రుగొండ గ్రామంలో పండుగ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కార్యక్రమానికి భూమిపూజ చేసిన అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. అర్హులందరికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. నర్సంపేట పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్; నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మాజీ జడ్పిటిసి బక్కి

## సామాన్య రైతులందరికి కూడా

# భూభారతి సమస్య లేకుండా ప్రభుత్వం చూడాలి

*నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త*

సామాన్య రైతులందరికి కూడా భూభారతి సమస్య లేకుండా ప్రభుత్వం చూడాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, నర్సంపేట కన్వీనర్ పంజాల వెంకట్‌గౌడ్ అన్నారు. 2 ఉద్యమకారుల ఐక్యవేదిక నర్సంపేట డివిజన్ వికలాంగుల అధ్యక్షులుగా మోడం రామకృష్ణ నియమకం అయినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయనకు నియామకపు పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము భూభారతి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయడం కోసం రెవిన్యూ శాఖను గ్రామాన తిరుగుతూ భూమి ఉన్న ప్రతి ఒక్కరి డాటా తీసుకొని పొందుపరుచుకోవడం జరుగుతుందని ఇదే విధానములో వేలాది మందికి రైతులందరికి సమాచారం లేక వారికి సరైన భూపత్రాలు లేక, గత ప్రభుత్వంలో తమ యొక్క భూముల రికార్డులు నమోదు కాక పూర్వం నైజం పరిపాలన నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ప్రధాన సమస్య భూమి అని



ఇందులో సంవత్సరాలు అయినా కూడా భూమి కొనుగోలు చేసిన వ్యక్తికి రికార్డులో భూమి లేక అమ్మిన వ్యక్తి చనిపోగా అమ్మిన వ్యక్తి యొక్క వారసులు కొనుగోలు చేసిన భూ యజమానిపై నానా విధాలుగా ఇబ్బందులు పడుతూ గొడవలకు దారి తీస్తూ ఈ గొడవలలో హాస్యం ప్రాణ నష్టం కూడా జరుగుతున్నాయని, నాటి నైజం కాలం నుండి నేటి భూభారతి, కార్యక్రమంలో రైతుల సమస్యలు భూమి కొనుగోలు చేసినటువంటి వ్యక్తుల వివరాలు చేర్పులు మార్పులకు అవకాశం ఇస్తూ భూభారతిలో అవినీతి లేకుండా రైతులు వ్యక్తులు వివిధ వర్గాల భూములు కొనుగోలు చేసినటువంటి వ్యక్తులందరికి అవినీతి అన్యాయం తావు లేకుండా నేటి ప్రభుత్వం చేయాలని గ్రామాలలో వందల సంవత్సరాల నుండి భూ సమస్యలు ఉన్నాయని దీనిని నిరంతరం రెవిన్యూ శాఖలో ఒక శాఖ ఏర్పాటు చేసి భూభారతికి నిరంతరం పరిరక్షణ పర్యవేక్షకులుగా ఉండి భూ సమస్యను శాశ్వతంగా కులాలకు మతాలకు వర్గాలకు బేదాలు లేకుండా అతి సామాన్య రైతులందరికి కూడా ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తూ భూభారతి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ సదానందం, సంఘ మహేందర్, కేగవర్‌సింగ్, జన్ను రవి, జాను శ్రీను, భూపతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలి: ఎస్సై

బోనకల్, ప్రభాతవార్త :



మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని బోనకల్ పోలీసుల ఆధ్వర్యంలో బోనకల్ ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో అవగాహన కార్యక్రమని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా యడ్లపల్లి సంతోష్

కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త:



రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన యడ్లపల్లి సంతోష్ నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో యడ్లపల్లి సంతోష్ ని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను విబ్, జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్లవారు ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ అహ్మాద్ సూచన మేరకు నియామకం జరిగినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి, జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచెలంచెలుగా ఎదిగి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన యడ్లపల్లి సంతోష్ ను మాణిక్యారం గ్రామస్తులతో పాటు, మండల ,జిల్లా ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అభినందించారు.

# చోటే నహి.. బడే చోటే

## ఏజెన్సీ ముసుగులో చీకటి వ్యాపారం.. అమాయకుల రక్తం పీలుస్తున్న వైనం.. మనీలాండరింగ్ పేరుతో అక్రమాలు.. వెలుగు చూస్తున్న దందాలు..

**ఇల్లందు టౌన్, జూన్ 22, ప్రభాతవార్త:** మనీలాండరింగ్ పేరుతో జరుగుతున్న అక్రమాలు ఒక్కొక్కటిగా పట్టణంలో వెలుగు చూస్తున్నాయి.. ఆమ్ బజార్లో జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారం మెల్లమెల్లగా బయటపడుతున్నది.. నాలుగు దశాబ్దాల క్రితం ఇతర రాష్ట్రాల నుండి ఇల్లెందుకు వలస వచ్చిన ఓ చిరు వ్యాపారి నేడు కోట్లకు పడగలెత్తాడు.. అతను చోటే నహి.. బడే బాయ్ లా మారాడు. రెండు మూడు జిల్లాల్లో అనేక కంపెనీలకు డీలర్ షిప్ లు కలిగి ఉన్న అతను అక్కడ వస్తున్న ఆదాయంపై ఆశ చావక అక్రమాలకు తెగబడుతున్నాడు.. చిల్లర సరుకులు పెట్టుకొని అమ్ముకుంటున్న అతను ఒక్కసారిగా కుబేరుడు అయ్యాడు. చాక్లెట్లు, సిగరెట్లు, బీడీలు, గుట్కాలు అమ్ముకునేవాడు. కానీ ఒక్కసారిగా అతని రూటు మారింది. ఆశ నుండి దురాశ వైపు పరుగులు పెట్టాడు. ఏజెన్సీ పేరుతో అనేక చీకటి వ్యాపారాలను కొనసాగిస్తున్నాడు. ఎటువంటి అనుమతులు లేకుండా మనీ లాండరింగ్ పేరుతో అమాయకుల ఉసురు పోసుకుంటున్నాడు. సకాలంలో వడ్డీ, అసలు అబ్బులు చెల్లించకుంటే తాకట్టు పెట్టిన బంగారాన్ని, భూములను కబ్జా చేస్తున్నాడు. తనకా నవంయంలో ఎటువంటి పత్రాలు ఇవ్వని పరిస్థితి. అతని వ్యాపారానికి అమాయక గిరిజన, దళిత, ఆదివాసి బిడ్డలే అతని టార్గెట్. వారి ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకొని పట్టా పుస్తకాలు, చెక్కులు, ఖాళీ బాండ్ పేపర్లపై సంతకాలు తీసుకొని వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. ఒకసారి అతను వద్ద వస్తువు తనకా పెట్టి డబ్బులు తీసుకుంటే ఆ వస్తువు సంగతి మర్చిపోవాల్సిందేనని వాపోతున్నారు. ఎందుకంటే అతను వసూలు చేస్తున్న వడ్డీ అలాంటివి మరి. ఎన్ని డబ్బులు కట్టిన వడ్డీకిందే జమ ఎంతకీ అసలు తీరని పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతను రాస్తున్న పుస్తకాల్లో తనఖా పెట్టిన వారి లిస్ట్ చూస్తే చెప్పలేనంత. అతని ఇంట్లోనే ఒక రూమ్ లో గుట్టలు గుట్టలుగా పడి ఉన్న పుస్తకాలని చూస్తే నోరు తెరవాల్సిందే.




**ఏజెన్సీ పేరుతో అరాచకం..**

అతని వ్యాపారానికి సంబంధించిన ఓ ఏజెన్సీ పేరు మాటున మనీ లాండరింగ్ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. ఏజెన్సీ బోర్డుని రక్షణ కవచంగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నాడు. రవాణా పేరుతో జరిగే అక్రమ లావాదేవీలపై నిఘా లేకపోవడం కూడా అతనికి కలిసి వస్తున్నది. ఈ అక్రమ వ్యాపారం పన్నులు ఎగ్గొట్టేందుకు ఒక మార్గంగా ఉపయోగించుకుంటున్నాడు.

**దాడులు చేస్తేనే..**

అక్రమ వ్యాపారంపై అధికారులు దాడులు చేస్తే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు. కేజీల కొద్ది బంగారం, లెక్కకు మించిన వెండి, కోట్ల రూపాయల నగదు బయటపడతాయని అంటున్నారు. అయితే ఇది కేవలం ఊహాగానం కాదు. కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న ఈ అక్రమ వడ్డీ వ్యాపారం వలన పోగు చేసుకున్న అక్రమ సంపదని తెలుపుతున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి..**

అమాయక ప్రజల రక్తాన్ని పీలుస్తున్న అక్రమ వ్యాపార జలగలపై ఆకస్మిక దాడులు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆదాయ పన్ను శాఖ అధికారులు దృష్టి సారించి ఇదంతా చేస్తున్న వ్యక్తులతో పాటు వారి వెనక ఉండి అక్రమ దందా నడుపుతున్న వారిపై చర్యలు తీసుకొని, అమాయకులను కాపాడాలని కోరుతున్నారు.


# రెండు కిలోమీటర్ల ప్రభుత్వ రహదారి కబ్జా...?

## సాగుకి దారిలేక తిప్పలు పడుతున్న రైతులు.. ఏళ్ళ తరబడి ఆక్రమిమిస్తున్న ప్రబుద్ధులు...? పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం..? దారి కల్పించండి మహాప్రభో అని గ్రామస్తులు వేడుకోలు

**కొణిజర్ల జూన్ 22 ప్రభాత వార్త:** వందేళ్ల క్రితం నుండి రైతులు తమ భూములను సేద్యం చేసుకోవడానికి రెండు కిలోమీటర్ల మేర కేటాయించిన ప్రభుత్వ డొంక రహదారిని ఏళ్ళ తరబడి కొందరు ప్రబుద్ధులు యమ దర్జాగా ఆక్రమించుకొని, రైతులకు దారి లేకుండా చేస్తూ,ఇది నా పట్టు లోనిదే మీకు దారి ఇచ్చేది లేదని చెప్తూ రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నా,ఆ దారిలేని రైతులు తమ భూములను తప్పని తిప్పలతో ఏళ్ళ తరబడి సాగు చేస్తూ పడుతున్న మనో వేదన, గోడు మండల పరిధిలో చిన్నమునగాలలో వినిపిస్తున్న దుస్థితిపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండల పరిధిలో గల మునగాల రెవెన్యూ పరిధిలో చిన్నమునగాల గ్రామ ప్రధాన వ్యవసాయ సాగు భూములకు వందేళ్ల క్రితమే ప్రభుత్వం వారు,సర్వే నెంబర్ 214 నుండి 136 నెంబర్ వరకు సుమారు 40అడుగులు(60లింకులు) వెడల్పుతో,రెండు కిలోమీటర్లు మేర ప్రభుత్వ డొంక భూమిని రైతులకోసం కేటాయించగా, నాటి నుండి రైతులు సౌకర్యం వంతంగా జోడెడ్ల బండ్లు, అరకలు ఎదురెదురు వచ్చినా ఇబ్బంది లేకుండా ఉండేది. అటువంటి ప్రభుత్వ రహదారి డొంకను అదే గ్రామానికి చెందిన కొందరు ప్రబుద్ధులు చేసిన దురాలోచనతో పక్కన ఉండాలే గానీ అది ప్రభుత్వ భూమి నైనా కలుపుకోవచ్చుననే చందంగా ఎంచక్కా ఆక్రమించి, చదును చేసి మడులు కట్టి మరీ సాగు చేసుకుంటున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకునేది లేదని రైతులు వాపోతూ,మాపై పొలాలకి వెళ్లే రైతులు కబ్జా దారులతో ఇదేంటి దుర్మార్గం, మా భూములకు వెళ్లాలంటే దారేదని ప్రశ్నించగా ఇది మా పట్టా భూమి మా భూమిలో నుండి మీకు దారి ఇవ్వాలని ఏమైనా రూల్ ఉందా అంతా మా ఇష్టం మీకు సంబంధం లేదని బెదిరించడంతో, చేసేది లేక రైతులు ఏళ్ళ తరబడి నానా ఇబ్బందులు,తప్పని తిప్పలతోనే సాగు చేస్తూ కాలం నెట్టుకోస్తూనే ఉన్న దుస్థితి,ఇట్టి సమస్యపై కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల్లో అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇస్తూ కాళ్లరిగేలా తిరుగుతున్నా కనికరం చూపేది లేనట్లుంది అధికారులు తీరు.నేడు ఆకస్తా ప్రభుత్వ దారిని నడిచే వీలు కూడా లేకుండా కబ్జా చేసి, రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడంతో మా మనో ఆవేదన గోడుకు దారి చూపండి మహా ప్రభో అని రైతులు రెవెన్యూ అధికారులను విన్నవించు కుంటున్నారు. ఇట్టి రహదారి కబ్జా, దారి సమస్యలపై సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి కబ్జా దారులనుండి ప్రభుత్వ భూమిని విడిపించి రైతులకు రహదారి కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.



**-దళితుల భూముల సాగుకు దారే లేదు..పాపగంటి రాజరత్నం మాజీ సర్పంచ్..**



నేను 1981-87వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తరుపున మా గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించినాను,అప్పట్లో పెద్ద రైతులు, దళితుల భూముల సాగుకు సుమారు 60 లింకులు ప్రభుత్వం డొంక దారి ఉండని, నేడు ఆ డొంకకు ఆనుకొని భూములున్న కొందరు రైతులు ఆక్రమించుకొని మిగతా రైతులకు దారి లేకుండా చేస్తున్నారని, అదేంటని ప్రశ్నిస్తే ఇది మా పట్టా భూమని అంటున్నారని తెలిపి,మా గ్రామంలో చాలా వరకు దళితుల భూములకు దార్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి దాపరించిందని తెలిపి ఆవేదన వ్యక్తం చేసినారు.ఎవరైనా పంట పొలాలకు దారి కల్పించకుండా అడ్డుకుంటే నేరంగా పరిగణిస్తామనే గత సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు జీవోను రెవెన్యూ అధికారులు పరిగణలోకి తీసుకొని భూమి ఉన్న రైతులందరికీ సాగుకు దారి కల్పించాలని కోరినారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా ఆదివారం సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందె లో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవ రులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా ముఖ్య అర్చకుడు కోటి విష్ణువర్ధన్ ఆచార్యులు ... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఎఫ్‌పీ షాపుల్లో గుమస్తాల సమస్యలు పరిష్కరించాలి

**-గుమస్తాల యూనియన్ ఏర్పాటు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::** దుమ్ముగూడెం మండలంలో ఎఫ్‌పీ (రేషన్) షాపుల్లో పనిచేస్తున్న గుమస్తాల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రేషన్‌షాపుల్లో పనిచేసే ప్రతి గుమస్తాకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, లారీ లోడింగ్ సమయంల్లో గుమస్తాలకు టిఫిన్, భోజనం ఖర్చులు కల్పించాలని, పలు సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం దుమ్ముగూడెం మండలం రేషన్‌షాపుల గుమస్తాల యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కే.నరేష్, ఉపాధ్యక్షుడిగా ముద్దరాజులను ఎన్నుకున్నారు.



## గొర్రా శ్రీనివాస్ మృతికి ఎమ్మెల్యే డా.తెల్లం దిగ్భ్రాంతి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



కనకదుర్గ ప్రైవేటు చిట్‌ఫండ్స్‌లో జేడీఎం ఉద్యోగిగా పనిచేసిన గొర్రా శ్రీనివాస్ శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం రిక్షా కాలనీలోని శ్రీనివాస్ నివాసం వద్దకు వెళ్ళి పార్థివదేహంపై పూలమాల వేసి నివాళి ఘటించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేయూ దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం విద్యా విభాగం జూన్22, ప్రభాత వార్త : కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ( గతంలో ఎస్ డి ఎల్ సి ఈ ) లో 20252026 డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఏ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బి బి ఏ బి ఎస్ సి మ్యాథ్స్, లైబ్రరీ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పీజీ కోర్సుల్లో ఎంఏ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం, ఎకనామిక్స్, సోషియాలజీ, హిస్టరీ, రూరల్ డెవలప్మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, సోషల్ వర్క్, ఎం కామ్, ఎమ్మెస్సీ మాథ్స్, సైకాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎంసీఏ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ తోపాటు, డిప్లమా, సర్టిఫికెట్, ఓరియంటేషన్ మొత్తం 43 రకాల కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని




తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 15వ తేదీ వరకు స్థానిక పిజి కళాశాల అధ్యయన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు అధ్యయన కేంద్రం కేంద్రంలో కానీ సెల్ నెంబర్ 8008811998 ను, కేయూ దూరవిద్య వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు. ఎస్ డి ఎల్ సి ఈ. కేయూ. కో. ఇన్ ను సంప్రదించాలని పేర్కొన్నారు. యు జి సి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డు, ఆన్లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

# ఉద్యోగులకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ఇవ్వండి

**-మంత్రులకు ఏలూరు శ్రీనివాస్ రావు విజ్ఞప్తి**

ఖమ్మం జూన్ 22 ప్రభాత వార్త: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేషన్ మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం సర్వసభ్య సమావేశం ఆదివారం టీజీవో.. భవనం లో జిల్లా అధ్యక్షులు కట్టా కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెండాలోనే పేర్కొన్న అంశాలను సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాన చేయడం జరిగింది. అందులోని ముఖ్య అంశాలు. హౌస్ బిల్డింగ్ సొసైటీ మెంబర్షిప్ ని వెంటనే తీసుకోవాలని, హౌస్ బిల్డింగ్ సొసైటీలో కల్పించే సదుపాయాలను గురించి చర్చించడం జరిగింది, పైన తెలియజేసిన ఏజెండా అంశాలను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి




విక్రమార్కమల్లు , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో జిల్లాలో ఉన్న గెజిటెడ్ అధికారులకు ఇండ్ల స్థానంలో ప్లాట్లు కల్పించుటకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ కోరడం జరిగింది. ఖమ్మం జిల్లాలో ఉన్న గెజిటెడ్ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని తెలియజేయడం జరిగింది .అంతేకాకుండా ఎస్బిఐ బ్యాంకు ద్వారా లోన్స్ సౌకర్యం కల్పించాలని హైదరాబాద్ స్థాయిలో గెటెడ్ కమ్యూనిటీ ఎలా ఉంటదో అలాగే ఖమ్మంలోని గెజిటెడ్ ఉద్యోగులకు కల్పించాలని తెలియజేయడం జరిగింది. . ఈ కార్యక్రమంలో టి జి ఓ జిల్లా అధ్యక్షులు , జేఏసీ కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కార్యదర్శ మోదుగ వేలాద్రి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు , జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాస్ ౖ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ సొసైటీ డైరెక్టర్స్ మహేష్ బాబు శ్రీమతి సుధారాణి డాక్టర్ సంజయ్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్టపింజర రామయ్య సూరంపల్లి రాంబాబు హరీష్ జహీరుద్దీన్ పుష్పరాజ్ వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యాలయాలు విద్యార్థులను తీర్చిదిద్దే కర్మగారాలు

**రజతోత్సవ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు**

ఖమ్మం విద్యా విభాగం జూన్22, ప్రభాత వార్త: విద్యాలయాలు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే కర్మగారాలని ప్రభుత్వ రిక్కాబ్ బజార్ హై స్కూల్ పూర్వ ఉపాధ్యాయులు అన్నారు. వృత్తి రీత్యా ఏ ఉద్యోగంలో ఉన్న విలువలతో కూడిన నిబద్ధతతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న రిక్కాబ్ బజార్ ఉన్నత పాఠశాలలో (19992000) వ సంవత్సరంలో టెన్త్ క్లాస్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న నేపథ్యంలో రజతోత్సవ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, ప్రస్తు తరిక్కాబ్ బజార్ స్కూల్ హెడ్మాస్టర్ శాంతా లను ముఖ్య అతిధులుగా ఆహ్వానించి, వారిచే జ్యోతి ప్రజ్వలన గావించి...జ్ఞాపికలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను, టీచర్ల భోధనను గుర్తుచేసుకుని నెమరువేసుకున్నారు. బిజీ జీవితంలో ఒకరిని ఒకరు కలుసుకోలేని తమను ఒకే వేదికపై చేర్చిన పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా టీచర్లు పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... తాము పాఠాలు నేర్పిన స్టూడెంట్స్ వివిధ హోదాలలో ఉన్నత స్థానంలో ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో కూడా ఆర్థికంగా వెనుకబడిన స్టూడెంట్స్ కు చేయూత కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్స్, టీచర్లు తమకు రిక్కాబ్ బజార్ స్కూల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సైదులు, రావూఫ్, సుధాకర్, ఉస్మాన్ అలీ, శోభా రాణి, బసవయ్య, నాగయ్య, మాధవి, రత్నకుమారి, రజిని, వి. శ్రీనివాసరావు, చర్ల శ్రీనివాసరావు, కృష్ణ మోహన్, శేఖర్, రవి కుమార్, శర్మ, శివ నారాయణ రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






# పోలీసు వృత్తి నిబద్ధతకు కొలమానం

**పదోన్నతి సూర్యంకు ఆత్మీయ సన్మానం**

క్రైమ్ ఖమ్మం జూన్ 22 ప్రభాతవార్త :



పోలీస్ శాఖలో వృత్తి నిర్వహించటం నిబ ద్ధతకు కొలమా నమని ఖమ్మం జిల్లా మున్నూరు కాపు ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగుల సంఘం కొనియాడారు, పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైగా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్తున్న మామిడాల సూర్యనారాయణను(సూర్యం) ఆదివారం రాత్రి ఆత్మీయ సన్మానం నిర్వహించారు, ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ, విధి నిర్వహణలో సమాజానికి సేవ చేసి ప్రజాభిమానాన్ని పొందాలన్నారు, ఈ సందర్భంగా సూర్యంను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి శెట్టి రంగారావు, ఖమ్మం వసతగృహ సంఘం చైర్మన్ మేతల బిక్షమయ్య, జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పెద్ద బోయిన నాగరాజు, కార్యదర్శి కర్నాటి సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యాంబాబు, కోశాధికారి దేవిశెట్టి వెంకటేశ్వర్లు, నిర్వాహకులు వాకా చంద్రశేఖర్, శాభాష్ వెంకటరమణ, ఆకుల సత్యం, అచ్యుత్ రమణ, వెంకట్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# స్వచ్ఛ సేవా సంస్థకు అవార్డు

ఖమ్మం కల్చరల్ ప్రభాతవార్త :




హైదరాబాదులోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళావేదికలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగూరి వెంకటేశ్వ రరావుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ అవార్డు దక్కింది ఈ అవార్డు శ్రీ బింగి నరేంద్ర గౌడ్, డాక్టర్ జవ్వాజి అంజయ్య, మొగంటి ప్రసాద్ బాబు, శ్రీమతి చలమాల హైమావతి, లంబాల నారాయణ గౌడ్, డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, పొట్ల ప్రతాటి చేతుల మీద తీసుకోవడం జరిగింది. ఈ అవార్డు రావడం పట్ల వివిధ నాయకులు, వైద్యులు జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం పరచడం జరిగింది.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

## ఆదర్శలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*







మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, నాయకులు, యోగ సాధకులు కుమార్, వనిత, రవీందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జిల్లెల శంకర్

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



కాటారం మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక ఆదివారం 50 సభ్యుల సమక్షంలో జిల్లెల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ ఎన్నికకు సహకరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ట్రాలీ ఆటో యూనియన్ సమస్యల కొరకు, యూనిట్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని శంకర్ చెప్పారు. కార్యక్రమం లో ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

## బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 22.*

ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బయ్యారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# ప్రజల పక్షాన సీపీఐ పోరాటాలు

## - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :



ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26న మణుగూరు మండల, పట్టణ సీపీఐ మహాసభలను స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఈ మహాసభలకు పెద్దఎత్తున కార్యకర్తలు, కార్మికులు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో సర్రెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, వై.రాంగోపాల్, రామనర్సయ్య, జీవీ, పుల్లారావు, మేకల ఈశ్వర్‌రావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, చింతల దశరథం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పత్రాలు అందజేయడం అభినందనీయం

## - మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :



సింగరేణి సంస్థ యాజమాన్యం ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతుల పత్రాలు అందజేయడం అభినందనీయమని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఏరియా బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం మణుగూరు ఏరియాలో 13మంది ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతి పత్రాలు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈపీ ఆపరేటర్లకు సంబంధించిన సీగ్రేడు టెస్ట్ గురించి ఏరియా కార్మికులు ఎదురుచూస్తున్నారని, వారందరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సకాలంలో గ్రేడు అర్హత పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. సకాలంలో ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతి పత్రాలు అందించిన ఏరియా జీఎం దుర్గం రామచందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసా నిధులు విడుదలతో రైతుల కళ్ళలో ఆనందం

## కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 22.*



ఖరీఫ్ పంటల ప్రారంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్ అన్నారు.ఆయన మాట్లాడుతూ వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు.రైతు భరోసాతో విత్తనాలు,ఎరువులు ఇతర సాగు అవసరాలు తీరుతాయని దీనితో రైతుల అవసరాలకు మేలు చేసిన వారయ్యారని అన్నారు.రైతుల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ,భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా




# పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

## - మణుగూరులో కోడిపుంజువాగు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :



మణుగూరు మండల కేంద్రంలో కోడిపుంజులవాగు పూడికతీత పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులను రూ.60లక్షల వ్యయంతో చేపట్టినట్లు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. వర్షాలు రాకముందే పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేష్‌బాబు, ఏఈ సక్రూ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :



ప్రతిఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా దుర్గా ఓబీకంపెనీలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సుతో పాటు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, ఉపయోగించడం నేరం అన్నారు. తొలుత డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పాటి నాగబాబు, ఎస్సైలు మేడా ప్రసాద్, మనీషా, దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయం ఏదైనా అభివృద్ధి కోసం పని చేస్తా

## - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు, అర్బన్,జూన్ 22, ప్రభాతవార్త :**

రాజకీయం ఏదైనా ఇల్లెందు పట్టణ అభివృద్ధికోసం పని చేస్తానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఏక్త హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న ఇల్లందు పట్టణంలో మున్సిపాలిటీ పరిది చుట్టూ మూడు ప్రక్కల ఏజెన్సీ భూములు మరో ప్రక్క సింగరేణి భూములు ఉన్నత వర్ణంలో ఇల్లందు పడిన పెంచాలన్న అభివృద్ధి జరగాలంటే ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ ల కోసం ప్రజల వద్ద నుండి తీసుకున్న స్థలాన్ని ఇల్లందు అభివృద్ధి చేసేందుకు మున్సిపాలిటీకి అ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇల్లందు పట్టణంలో జరిగే అభివృద్ధి పథకాలకు ఉపయోగడంతో పాటు ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు, ప్రజా అవసరాలకు ఉపయోగపడు ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ తదితర కళాశాలలను నిర్మిం నిర్మించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు, ప్రభుత్వ విద్యా సంస్థల ఏర్పాటుకు, పబ్లిక్ మీటింగ్ లకు, అన్ని రకాల క్రీడలు నిర్వహించుటకు పెద్ద క్రీడా మైదానంగా ఉపయోగపడే విధంగా ఇట్టి స్థలాన్ని ఇల్లందు మున్సిపాలిటీకి కేటాయించాలన్నారు. గతంలో సింగరేణి గనులు వెలికి తీసి పోడిచిన సుమారు 5 ఎకరాల స్థలాన్ని రంజాన్ బక్రీద్ పండగల రోజున నమాజులు చేసుకునేందుకు ముస్లిం కులస్తులకు కేటాయించడం జరిగిందన్నారు. ఇల్లందు పట్టణ అభివృద్ధికి ఓపెన్ కాస్ట్ స్థలాన్ని పూడ్చి ఇల్లందు మున్సిపాలిటీకి అప్పగించాలని కోరారు. బొగ్గు గనుల తవ్వకాల ప్రారంభంలో ఇల్లందులో ఏర్పాటు చేసుకున్న నివాస గృహాల క్రమబద్ధీకరణకు నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా తమ పాలకవర్గం కలిసి పట్టణ క్రమబద్ధీకరణ కోసం అప్పటి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరిగిందన్నారు. దాని ఫలితంగా సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో నివాస గృహాల క్రమబద్ధీకరణ కోసం 2005లో జీవో నెంబర్ 373 ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని, ఇట్టి జీవోలో ఇల్లందు పట్టణంలోని నివాస గృహాల క్రమబద్ధీకరణ అంశాన్ని విస్మరించారని పేర్కొన్నారు. దానివల్ల ఇల్లను పట్టణంలో అనేకమంది క్రమబద్ధీకరణ జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2017లో మరల ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య ప్రోత్సాహంతో తమ పాలకవర్గం ప్రభుత్వానికి పూర్తిగా వివరించడంతో జీవో నెంబర్ 224 ద్వారా సుమారుగా 8 వేలకు పైగా నివాస గృహాలు, కమర్షియల్ గృహాలు రెగ్యులైజేషన్ కోసం అనుమతించడం జరిగిందన్నారు. అనంతరం కొందరు దరఖాస్తు చేసుకోగా అనేకమంది సమాచార రూపంతో దరఖాస్తులు చేసుకోలేకపోయారని, 2020లో ధరణి చెరువుల పూడిక తీర్థ పనులతో సర్వేయర్లపై పని భారం పెరగడంతో సర్వేలు నిలిచిపోయి నేటికీ పట్టాలు జారీ చేయలేదన్నారు. ఇల్లందు పట్టణ క్రమబద్ధీకరణ కోసం జీవో నెంబర్ 224 మరియు దానికి అనుసంధానంగా జారీ చేసిన జీవో నెంబర్ 373 ఉత్తర్వులను అమలు చేస్తూ ఇల్లందు పట్టణ ప్రజల నివాస గృహాలు, వ్యాపార గృహాలను క్రమబద్ధీకరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన ఇల్లందు పట్టణంలో గతంలో ఫారెస్ట్ ట్రైనింగ్ స్కూల్ ఉండేదని, ఫారెస్ట్ శాఖకు సంబంధించిన ప్లే గ్రౌండ్, ఇల్లందు మున్సిపల్ కోర్టు దగ్గరలో ఉండేదన్నారు. ఈ గ్రౌండ్ లో అనేక మంది క్రీడాకారులు క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, ఇతర క్రీడలు ఆడి వారి ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు ఈ గ్రౌండ్ ఎంతో ఉపయోగపడిందన్నారు. అనాదిగా గ్రౌండ్ పక్కనే నిర్వహిస్తున్న దసరా జమ్మి పూజ కార్యక్రమాలు నిర్వహించే జమ్మి గ్రౌండ్ ను సైతం సిఎస్ఐ చర్చి వారు ఆక్రమించుకొని చర్చి నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అట్టి స్థలంలో జమ్మి పూజలు కచ్చితంగా నిర్వహించాలనుకుంటే మతవిద్వేషాలకు కారణమవుతాయని భావించి వివాదాల జోలికి పోకుండా ప్రక్కనే ఆనుకొని ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్ నందు దసరా ఉత్సవాలు జమ్మి పూజా కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. ఇల్లందులో ఉన్న కోర్టుతోపాటు అదనంగా అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టిక్ కోర్టు రావడం వలన రెండిటిని కలిపి ఫారెస్ట్ గ్రౌండ్ నందు నూతన భవనాలు నిర్మించుకునేందుకు కేటాయించారన్నారు. కాలక్రమమైన అదనంగా వచ్చిన కోర్టు రద్దు కావడం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు కోసం కేటాయించిన స్థలాన్ని ఏజెన్సీ ప్రాంత గిరిజన, గిరిజనేతరులకు ఉపయోగపడే విధంగా క్రీడా మైదానంగా తీర్చిదిద్దుతూ ఇల్లందు మున్సిపాలిటీకి అప్పగించాలని కోరారు. ఇల్లందు పట్టణం మరింత అభివృద్ధి చెందిందుకు ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో కోడి రాజేందర్, సీహెచ్ రమేష్, మేకల నగేష్, బాణాల శ్రీనివాస్, బండి సతీష్, మునాఫ్, కోటగిరి రాజేందర్, శివ, సదా, గోపి, విక్కీ, శేషు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి టీచర్ మహబూబి మృతి

## - నివాళులర్పించిన సిపిఐ(ఎం) సిఐటియు నాయకులు

**కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం గాదెపాడు చెందిన అంగన్వాడి టీచర్ సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఇస్మాయిల్ సతీమణి మహబూబీ కామేపల్లి మండలం ముచ్చర్ల స్టేజి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబీ తీవ్రంగా గాయపడింది ఆమె చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆసుపత్రిలో మృతి చెందింది. మృతదేహాన్ని స్వగ్రామం గాదెపాడుకు తరలించారు. మహబూబ్ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం), సిఐటియు నాయకులు మృతదేహాన్ని ఆదివారం సందర్శించి సీఐటీయు పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీఐటీయు, సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తగా సిఐటియూ లో మహబూబి చేసిన సేవలను కొనియాడారు. భర్త ఇస్మాయిల్ సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులుగా కొనసాగుతుండగా మహబూబి శ్రామికులు, మహిళా ఉద్యమం కోసం అంకిత భావంగా పనిచేశారన్నారు. ఆమె మరణం పార్టీకి, ఉద్యమానికి, కుటుంబానికి తీరని లోటన్నారు. నాయకులు భర్త





ఇస్మాయిల్ సానుభూతిని తెలిపారు. ఖమ్మం ఆస్పత్రిలో మహబూబి కి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, రమ్య నివాళులు అర్పించగా గాదెపాడు లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు కే. ఉమావతి, కేసగాని ఉపేందర్, భూక్య లక్ష్మణ్, వజ్జా రామారావు, కల్తి రామచంద్రయ్య, రేగళ్ల మంగయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) నాయకురాలు దుగ్గి పాపారాణి, ఎస్. నాగమణి, శ్రీలక్ష్మి, అరుణ, రాణి తదితరులు ఉన్నారు.

# సిలివేరు మాణిక్యమ్మ మృతి తీరని లోటు

## - అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న



**కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పాతలింగాల గ్రామానికి చెంది న కాంగ్రెస్ నాయకులు సిలివేరు లక్ష్మీనా రాయణ మాతృమూర్తి సిలివేరు మాణిక్య మ్మ చిత్రపటానికి అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రా యల వీరన్న,ప్రచార కార్యదర్శి బండారి ఎల్లయ్య,నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలూ రి రాము,నిర్మల విద్యాసంస్థల అధినేత మంచాల నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆదివారం నిర్వహించి న మాణిక్యమ్మ దశదిన కార్యక్రమంలో వా రు పాల్గొని నివాళులర్పించడం జరిగిం ది.లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామ ర్శించారు.మాణిక్యమ్మ మృతి తీరని లోట ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల జిల్లా ప్రచార కార్యదర్శి,విశ్వ శాంతి విద్యాసంస్థ అధినేత కాసిమల్ల శాంతయ్య,సిపిఎం మండల నాయకులు ఆమంచి అంజయ్య,తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆముదాల నాగ య్య,ముచ్చర్ల జాష్టిపల్లి హైస్కూల్ ఉపా ధ్యాయుడు అమడాల ప్రసాద్,వాటర్ షె డ్ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు మేడిప ల్లి లక్ష్మీ నారాయణ,ముచ్చర్ల శాలివాన సంఘం గ్రామ అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిప్పలపల్లి సత్యం, జిల్లా,మండల నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బిటెక్ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు

**ఇల్లందు, అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా అధికారులు, ఉద్యోగుల పిల్లలకు మంథని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కెయు కొత్తగూడెంలలో బిటెక్ కోర్సు చేయుట కొరకు దరఖాస్తులు కోరడం జరుగుతుందని ఏరియా జియం వీసం కృష్ణయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో జియం మాట్లాడుతూ జెఎన్టియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో అధికారుల పిల్లలు 18, ఉద్యోగుల పిల్లలు 18 సీట్లు, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కెయు కొత్తగూడెంలో అధికారులు, ఉద్యోగుల పిల్లలకు 10 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. జెఎన్టియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో మైనింగ్ ఇంజనీరింగ్ 3/3, సివిల్ ఇంజనీరింగ్ లో 3/3, మెకానికల్ ఇంజనీరింగ్ 3/3 ఎలక్ట్రికల్, ఎలెక్ట్రోనిక్ ఇంజనీరింగ్ 3/3, కంప్యూటర్ సైన్స్ 3/3, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ 3/3, కెయు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కొత్తగూడెంలో మైనింగ్ ఇంజనీరింగ్ - 2, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ 2, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి 2, ఎలక్ట్రికల్ అండ్ ఎలెక్ట్రోనిక్ ఇంజనీరింగ్ 2, ఎలక్ట్రోనిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 2 సీట్లు ఉన్నాయన్నారు. తెలంగాణా రాష్ట్రం నిర్వహించిన 202526 ఎంసెట్ లో ఉత్తీర్ణులై ఉండాలని, దరఖాస్తులో హాల్ టికెట్ నెంబర్, ర్యాంక్ స్పష్టంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తులో 2025 ఎంసెట్ మెరిట్ జిరాక్స్ కాపీ సమర్పించాలని, దరఖాస్తులో కుల ధ్రువీకరణ పత్రం, స్థానికం, నాన్‌లోకల్ సమర్పించాలని, కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి ఐడి కార్డును సమర్పించాలని, కౌన్సిలింగ్ లో ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుం చెల్లించాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ నెల 30వ తేదీ లోపు గని, డిపార్టుమెంట్ అధికారికి అందజేయాలన్నారు.

# హెల్త్ క్యాంప్ విజయవంతం

**గుండాల, జూన్ 22 ప్రభాతవార్త :**



ఖమ్మం సురక్ష హాస్పిటల్ ఫిజీషియన్ కన్సల్టేషన్ ఎండి డాక్టర్ రుద్ర గౌతమ నరేష్ ఆధ్వర్యంలో గుండాల వార్తా వేదిక ప్రెస్ క్లబ్ సౌజన్యంతో.. ఆదివారం గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటేనే అందరూ బాగుంటారని ఉద్దేశంతోనే సురక్ష హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు అందించేందుకు సురక్ష హాస్పిటల్ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. డాక్టర్ భరత్ కుమార్ సురక్ష సురక్ష హాస్పిటల్ మేనేజర్ సైదేశ్వర రావు, ఎక్స్ జెడ్పిటిసి దొండపాటి రమేష్, పిఆర్ఓ నవీన్, వార్త వేదిక గుండాల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నరసింహారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తవిడిశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్.కె షారోజ్, పల్లెర్ల రవి వర్మ,మంకిడి సుధాకర్, ఫార్మసీ ప్రేమ్ హాస్పటల్ సిబ్బంది మున్ని,ఉమా, మాధురి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలకు కేంద్రంగా మారిన అబ్బాపురం క్రాస్ రోడ్

### రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*



ములుగు మండలం జాకారం నుండి అబ్బాపురం పోయే జాతీయ రహదారి క్రాస్ రోడ్ వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 163 జాతీయ రహదారి నుండి వయా అబ్బాపురం నిజాంపల్లి, గోరికొత్తపల్లి, జగ్గయ్యపేట ద్వారా రేగొండ కు వెళ్లే ప్రధాన రహదారి ఉంటుంది. నిత్యం ఈ ప్రాంతం నుండి ములుగు, ఏటూర్ నాగారం, వెంకటాపూర్, గోవిందరావుపేట, మల్లంపల్లి తదితర గ్రామాలకు ప్రజలు వివిధ పనుల మీద వెళుతుంటారు. అయితే వివిధ రకాల వాహనాలపై వెళ్లే వారు జాతీయ రహదారిపైకి చేరుకోవడంతో ఆ రహదారిపై నుండి వేగంగా వచ్చే వాహనాలు నియంత్రణ కొరవడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. జాతీయ రహదారి జాకారం క్రాస్ వద్ద వేగాన్ని అదుపు చేసే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



తెలంగాణ కోసం తెలంగాణ రావాలని ఎన్నో పోరాటాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని,తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ రెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారెడ్డి మాట్లాడుతూ, 2014 ముందు తెలంగాణ కోసం గోవిందరావుపేట మండలం వ్యాప్తంగా ఎంతో మంది కార్యకర్తలు తెలంగాణ కోసం ఉద్యమించారని, ఎంతోమంది ఉద్యమకారుల రక్తం ఏరులై పారితేనే తెలంగాణ వచ్చిందని అలాంటి ఉద్యమకారులను అలాంటి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించడం లేదని, ఎలక్షన్ల ముందు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగు న్యాయం చేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ఇప్పటివరకు ఉద్యమకారులను పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న హామీలు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, గుర్తింపు కార్డు, బస్సు పాస్, హెల్త్ కార్డులు వీటిని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి అమలు చేయాలని ఇస్తానన్న హామీలను వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్,తుక్కాని సుగుణ, యాస పూలమ్మ,నిమ్మల సుహాసిని, తుక్కాని సుజాత, మల్లమ్మ, గీత, సుజాత, సరోజన,సరిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల హర్షం

### - నేడు సిఎం, మంత్రులకు క్షీరాభిషేకం

దమ్మపేట, జూన్ 22 ప్రభాతవార్త:



రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడం హర్షించదగ్గ విషయమని ఇందుకు గాను నేడు ముఖ్యమంత్రి, మంత్రులకు క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడం, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కొత్త వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నిధులు రైతులకు ఎంతో ఊరటనిస్తాయని, వారి ఆర్థిక స్థిరత్వానికి, వ్యవసాయ ఉత్పాదకతకు దోహదపడతాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉదయం 9.30కి స్థానిక విశాల సహకార పరపతి సంఘ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు కలెక్టరేట్ల ముందు పెన్షనర్ల ఆందోళన

దమ్మపేట రూరల్ జూన్ 22 ప్రభాతవార్త :

నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్ల ఆందోళన విజయవంతం చేయాలని దమ్మపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రావెల్లి అజయ్ కుమార్ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మార్చి చివరి వారంలో పెన్షనర్లకు అశనిపాతం లాంటి చట్టాన్ని రూపొందించిందని దీనివల్ల డిఏలు, పిఆర్సి, బెనిఫిట్ లు లభించకుండా పోతాయని, దీనిని ప్రశ్నించే హక్కును కోల్పోతామని ఇది డిఎస్ నకార గారి సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఆలిండియా పెన్షనర్స్ పిలుపుమేరకు నేడు జరిగే అన్ని జిల్లాల ఆందోళనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేటర్ వద్ద నిర్వహించే ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు.

## మాణిక్యారంలో యడ్లపల్లి సంతోష్‌కు ఘన సన్మానం

కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త :



సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన యడ్లపల్లి సంతోష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యాక ఆదివారం మాణిక్యారం వచ్చారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా రంజకంగా పరిపాలిస్తుందని, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తారని, ఎవరు నిరాశ పడవద్దు అని తెలిపారు. కార్యక్రమంలోభూక్యా కోటయ్య, భూక్యా వాచా, భూక్య సైదా, భూక్య చాందిని, యడ్లపల్లి రాము, గోసుల పుల్లారావు, జేత్రా, గన్యా, నక్కు, భూక్య పిచ్చా, ధారావత్ వీరన్న, కొర్లపాటి కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, కొర్లకుంట అనిల్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఈదర చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

అశ్వారావుపేట రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:



వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ ఒంటరి మహిళకు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పేటకు చెందిన దేగల జగదీశ్వరి వంటచేయడానికి వెళ్తున్న క్రమంలో ఓ 2బెకర్ గుద్దడంతో గాయాలు కాగా కాలికి రాడ్డువేశారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆమె మంచానికి పరిమితం కాగా ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ యయాతి రాజు చేతుల మీదుగా జగదీశ్వరికి రూ.10వేల నగదు, బియ్యం బస్తా, నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్, భోగవల్లి రాంబాబు, కుమార్ రాజ, జల్లిపల్లి గుప్త, శీమకుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెంలో మన ఊరు మన బాధ్యత కార్యక్రమం

### - శ్రమధానం చేసిన గ్రామస్థులు

అశ్వారావుపేట రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో ఆదివారం మన ఊరు మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని ప్రధాన వీధులలో పేరుకు పోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను శ్రమధానం చేసి తొలగించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో దోమలు వృద్ధి చెంది జ్వరాల బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శ్రమధానంలో గ్రామంలోని యువతీ యువకులు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐటిడిఎ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు

అశ్వారావుపేట రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:

భద్రాచలం ఐటిడిఎ ఆదేశాల మేరకు మండలంలోని షెడ్యూల్ తెగల గ్రామాల్లో గిరిజనులకు ధర్తి అభజన్ భాగీరథి అభియాన్ పథకంలో భాగంగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నారు. 23న కావిడగుండ్ల పంచాయతీలోని కావిడగుండ్ల, కొత్త కావిడగుండ్ల, కంట్లం, గోగులపూడి గ్రామాలకు, 24న ఆసుపాక జిపిలో వేదాంతపురం, తిమ్మాపురం, కొత్తగంగారం గ్రామాలకు, 25న బచ్చువారిగూడెం జిపిలో వాగొడ్డుగూడెం, బచ్చువారిగూడెం, ఆశివారిగూడెం, జెట్టివారిగూడెం, చిప్పోడిగుంపు, 26న నందిపాడు జిపిలో దురదపాడు, డిబ్బగూడెం, గాడ్రాల గ్రామాలకు, 27న మామిళ్ళవారిగూడెం జిపిలో తిరుమలకుంట, పాకలగూడెం, తోగ్గూడెం గ్రామాలకు, 28న అనంతారం జిపిలో అనంతారం గ్రామాల వారికి ఈ సభలు జరుగుతాయని అన్నారు. ఈ సభల్లో ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు,ఉపాధిహామీ జాబ్ కార్డులు, ఆయుస్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, జనధన్ బ్యాంక్ ఖాతాల ఓపెన్ చేయడం జరుగుతుందని అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలౌతున్న వివిధ పథకాలను వివరించడం జరుగుతుందని కావున ఆయా గ్రామాల గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## మాదకద్రవ్యాల నియంత్రణలో యువత భాగస్వామ్యులు కావాలి

**- కారేపల్లి ఎస్సై బి.గోపి**

కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త :



మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని కారేపల్లి ఎస్సై బి గోపి అన్నారు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**- అతిథిగా హాజరుకానున్న రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**



కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :

కామేపల్లి రైతు వేదికలో సోమవారం ఉదయం 10 గంటలకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి ఆదివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్,రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కామేపల్లి,కెప్టెన్ బంజర,జాస్తి పల్లి,పాత లింగాల,కొత్త లింగాల,నెమలిపురి, గోవింద్రా ల,బర్లగూడెం,తాళ్లగూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారని అన్నారు.ఆయా గ్రామాల లబ్ధిదారులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిర మ్మ కమిటీ సభ్యులు,పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సం ఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పగులగొట్టిన గుర్తుతెలియని దుండగులు

**- అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం**

వైరా,జూన్22,ప్రభాతవార్త:



వైరా మండలం సిరిపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని పగులగొట్టారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున చేరుకొని విగ్రహాన్ని పగులగొట్టిన దుండగులను శిక్షించాలని ఆందోళన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పగులగొట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానని అన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఎస్సై రామారావు**

వైరా,జూన్22,ప్రభాతవార్త:




మాదకద్రవ్యాల పట్ల ప్రతిఒక్కరూ నిర్మూలనకు కృషి చేయాలని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో డ్రగ్స్ పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడటం వలన జరిగే నష్టాన్ని ఆయన అక్కడ ప్రజలకు వివరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని అలా పిల్లలను డ్రగ్స్‌కు బానిస కాకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేవిధంగా చూడాలని ఆయన కోరారు. అనంతరం అక్కడున్న ప్రజలతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి సత్వరమే అనుమతులు సాధించాలి

**- టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**

కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయిని అయిన సీతారా మ ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని అనుమతులు సాధించాలని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు అన్నారు.కామేపల్లి లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ముఖ్య మంత్రి,కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ ని ఢిల్లీ లో కలిసి సీతారామ ప్రాజెక్టుని వదిలివేసి,కేవలం పాలమూరురంగారెడ్డి, తుమ్మిడిహెట్టి,సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు మాత్రమే గోదావరి నదిలో నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతు లు ఇవ్వాలని అడగడం వెనుక అంతర్యం ఏమిటని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు చెప్పాల ని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేశారు.గత సంవత్స రం ఆగస్ట్ 15 వ,తేదీన ఆర్భాటంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతలోనే సీతారామ ప్రాజెక్టు ని ఎలా మరిచిపోతారు? ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కడుపు నిండిన వానికే విందు భోజనం పెట్టినట్లు కాకుండా, తరతరాలుగా ఎడారి ప్రాంతం లోలా వర్షాధార వ్యవసాయం మీద బతుకుతున్న కామేపల్లి, కారేపల్లి మండలాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంత రైతాంగానికి వర ప్రదాయిని అయిన సీతారామ ప్రాజెక్టును సత్వరమే ఒక ఏడాది లోగా జూలూరుపాడు టన్నెల్ మొత్తం నిర్మించాలని, గోదావరి జలాలు అశ్వాపురం నుండి తీసుకువెళ్ళి పాలేరు చెరువు ను నింపడంతో పాటు మొత్తం ప్రధాన కాలువ వెంట పంట కాలువలు తవ్వకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## తల్లాడలో మిర్చి మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి

తల్లాడ, జూన్ 22, ప్రభాతవార్త

తల్లాడలో మిర్చి మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని సోమవారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్‌లలో మిర్చి నిల్వ చేసిన రైతుల సమస్యల పరిష్కారానికి సమావేశంలో చర్చించడం జరుగుతుందని, అలాగే తల్లాడలోని మిర్చి మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు ఎంపికైన వంగూరి

తల్లాడ, జూన్ 22, ప్రభాతవార్త




మండల పరిధిలోని నూతనకల్‌కు చెందిన ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వరరావు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో ఆదివారం హైద్రాబాద్‌లోని త్యాగరాయ కళావేదికలో అవార్డును బింగి నరేంద్రగౌడ్, జవ్వాజి అంజయ్య, మోగంటి ప్రసాద్‌బాబు, డాక్టర్ పల్లా అశోక్‌కుమార్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు వంగూరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

తల్లాడ, జూన్ 22, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద చెక్కులు మంజూరైన లబ్దిదారులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి ఆదివారం అందజేశారు. స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు చెక్కులు మంజూరైన లబ్దిదారుల గృహాలకు వెళ్ళి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ షేక్ జమాల్ పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఉద్యోగికి సన్మానం

తల్లాడ, జూన్ 22, ప్రభాతవార్త



స్థానిక యూనియన్ బ్యాంక్‌లో గత 7 సంవత్సరాల నుండి అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సురేష్ పదోన్నతిపై వరంగల్ రీజియన్ కార్యాలయానికి వెళ్తుండగా బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు సోమవారం సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. కరోనా సమయంలో కూడా బ్యాంక్‌కు వచ్చే రైతులతో ఎంతో సమన్వయంగా ఉండే సురేష్ ఏడు సంవత్సరాల పాటు ఖాతాదారుల మన్ననలు పొందారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమంతో పాటు బ్యాంక్ సిబ్బంది సహకారంతో ఇంత కాలం పనిచేశానని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దగ్గుల భద్రారెడ్డి, ఎండి. బహదూర్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చాటేసిన ఋతుపవనాలు

**15 రోజులుగా కానరాని వానలు**

**ఆందోళనలో ములుగు రైతులు**

**పంటలను కాపాడుకునేందుకు**

**రైతుల అవస్థలు**

**వ్యవసాయ అధికారుల**

**సూచనలను పెడచెవిన**

**పెట్టిన రైతాంగం**

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు కురవడం లేదు. ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, వర్షాలు కురవడంలో ఆలస్యం అవుతుంది. వానకాలం సీజన్ ప్రారంభంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు రైతులు తొందరపడి విత్తనాలను విత్తుకున్నారు.



దుక్కులు పోతం చేసుకుని ఖరీఫ్ కు సన్నద్ధమైన రైతులు ముందుగానే పత్తి, మొక్కజొన్న విత్తనాలను నాటారు. గత 15 రోజులుగా వర్షాలు కురకపోవడంతో ములుగు జిల్లాలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ముందస్తుగా విత్తనాలు విత్తవద్దని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ రైతులు వాటిని పెడ చెవిన పెట్టడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలుస్తుంది. మొదట్లో కురిసిన వర్షాలకు దుక్కులు పోతం చేసుకుని పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేసిన రైతులకు మొలకెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురవకపోవడంతో ఎండలకు మొక్కలు ఎండిపోతున్నాయి. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తకపోవడం మొలకెత్తినవి సైతం నీరు లేక ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. కొన్నిచోట్ల విత్తిన పత్తి విత్తనాలు మొక్కజొన్న విత్తనాలు కొన్ని మొలకెత్తగా పోవడంతో తిరిగి విత్తనాలు మరోసారి వేస్తున్నారు. ప్రస్తుతం రైతులు మొలకెత్తిన విత్తనాల స్థానంలో తిరిగి విత్తనాలు విత్తుతున్నారు. వరుణుడు కరుణిస్తే తప్ప పంటలు దక్కే పరిస్థితి లేకపోవడంతో రైతులు వర్షాలు పడాలంటూ వనభోజనాలకు తరలి వెళ్తున్నారు. వర్షాలు కురవాలంటూ తమ పంటలను కాపాడాలని కోటొక్క దేవుళ్లను వేడుకుంటున్నారు.

## రాజేష్ తల్లి లక్ష్మి కి ఘన నివాళి

### సంతాప సభలో సిపిఎం

### రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ తల్లి లక్షి ్మ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి సాంబశివ అన్నారు. ఆదివారం గొంది లక్షి ్మ సంతాప సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది .ఈ సభకు ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి సాంబశివలు హాజరై మాట్లాడుతూ, సమాజ మార్పు కోసం రాజేష్ లాంటి ఒక యువకిశోరాన్ని కమ్యూనిస్టు పార్టీకి అందించిన గొప్ప మాతృమూర్తి గొంది లక్షి ్మ అని అన్నారు. ఆమె మరణం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రాజేష్ చిన్న వయసులోనే తల్లి ప్రోత్సాహంతో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అంచలంచెలుగా ఎదిగాడని అన్నారు. ఎలాంటి దురలవాట్లు లేకుండా ఉక్కు క్రమశిక్షణ నీతి నిజాయితీ చిన్నతనం నుండి అలవర్చుకున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఎంతో మంది యువకులు ఉంటారని కానీ ఇలాంటి యువకిశోరాన్ని అందించిన తల్లి లక్షి ్మ మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో యువత రాజేష్ అడుగుజాడల్లో కొనసాగాలని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి ముడి సాయి బబా, మాజీ సర్పంచ్లు పాయం నారాయణ, జిమ్మ వరలక్షి ్మ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి,పొదిల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, మండల కమిటీ నాయకులు అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, గుండు రామస్వామి,గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సప్పిడి ఆదిరెడ్డి శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ,రాజేశ్వరి, సువర్ణ, సులోచన, పల్లపు రాజు, మన్సోజు బ్రహ్మచారి, చిన్నపల్లి అశోక్, పాయం శారద, యానాల ధర్మారెడ్డి, మచ్చ సువర్ణ, గరుగు అయిలయ్య, తదితరులు



## గొత్తికోయ కుటుంబాలకు వస్త్రాల పంపిణీ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చల్లా రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నందిపాడు గొత్తికోయ కుటుంబాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై చల్లా రాజు కుటుంబసమేతంగా వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గొత్తికోయ కుటుంబాల పిల్లలతో మమేకమయ్యారు. పిల్లలతో కలిసి కాసేపు ముచ్చటించారు. వారితో ఆత్మీయతతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను బహుకరించారు.

## చినుకమ్మా..నేల రావమ్మా..

### వర్షాల కోసం కప్పతల్లి ఆడిన పిల్లలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



జూన్ మూడవ వారంలో కూడా వర్షాలు కురవడం లేదు. వర్షాల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తొలకరి పలకరించినా.. తరువాత వర్షాలు ముఖం చాటేశాయి. దుక్కులు దున్నీ సిద్ధంగా ఉన్నారు రైతులు.. కానీ వర్షం చుక్క లేదు. దీంతో వర్షాల కోసం మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలోని పెద్దలు, పిల్లలు అందరూ కలిసి ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. గ్రామంలోని పిల్లలంతా కలిసి రోకలికి కప్పను కట్టి, పిల్లలు నడుముకు, కాలికి గజ్జెలు కట్టుకొని, కప్పను కట్టిన రోకలిని భుజాన మోసుకుంటూ నృత్యాలు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లికి స్నానం చేయించారు. చిన్నారులు కప్పతల్లితో ఇంటి ముందుకు రాగానే మహిళలు రోకలి కట్టిన కప్పపై నీళ్లు పోసి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వానలు బాగా కురువాలని, పాడిపంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు, పెద్దలు కలిసి అన్నవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ కప్పతల్లి ఆట ఆడినట్లు గ్రామస్తులు తెలిపారు.




## పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ...

### - సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం...

*సత్తుపల్లి జూన్ 22 ప్రభాతవార్త :*



కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. సిపిఐ వేంసూర్ మండల మూడో మహాసభ రామలక్ష్మి రంజాన్ బి మారయ్య అధ్యక్షతన ఆదివారంపోటు ప్రసాద్ నగర్ లో నిర్వహించడం జరిగింది. ముందుగా సిపిఐ జెండాను పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో కామ్రేడ్ భాగం హేమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కార్చౌకగా అమ్ముతుందని దేశ ప్రజల పట్ల పేద ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం శతశుద్ధి లేదని ధరల పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంటే యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసే పాల్పడుతుందని కులాలు మతాలు విభజించి దేశా ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని కామ్రేడ్ భాగం విమర్శించారు. రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని దేశ ప్రజల పట్ల అభిమానం లేని మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేసే మతఛాందసవత శక్తులకు వంత పాడుతున్నారని ఆయన విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్ల బ్యాంకు రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల మీద పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని రైతు రంగాన్ని మహిళా రంగాన్ని యువతకు ఉపాధి కల్పించడంలో ఈ మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలు అమలు చేసినప్పటికీ ఇంకా అనేక హామీలు అమలుకు నోచుకోవడం లేదని ప్రజల్లో వ్యతిరేకత రాకముందే ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతా దేవి జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ మండల కార్యదర్శి యోబు పిల్లి భాస్కర్ మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్కె రంజాన్ బి మ్మడిశెట్టి రామలక్ష్మి ఎస్ కే లాల్ మహమ్మద్ లోక వెంకటేశ్వర సామ్రాజ్యం వెంకటమ్మ అజయ్ వెంకటేశ్వరావు పిల్లిబుచ్చాలు సత్యవతి పిట్ట వెంకటేష్ అంజమ్మ తుమ్మల శీను తదితరులు పాల్గొన్నారు.

## తొండపు సైదమ్మకు సండ్ర నివాళులు

*తల్లాడ, జూన్ 22, ప్రభాతవార్త*



ఇటీవల తల్లాడలో మృతిచెందిన తొండపు సైదమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించారు. ఆమె మరణానికి గల కారణాలను కుమారుడు విశ్వనాథం ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కేతినేని చలపతి, టి. సాయి, కోడూరి వీరకృష్ణ తదితరులున్నారు.

# యాజమాన్య ట్రాన్స్ఫర్ విధానాలు సరికాదు

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

సింగరేణి యాజమాన్యం ఇటీవల నాలుగు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీసు ఉన్న ఆఫీసు సిబ్బందిని ఇతర శాఖలోకి బదిలీ చేయాలని, మళ్లీ ఇదివరకటి శాఖకు బదిలీ చేయకూడదని, పరస్పర బదిలీలకు కఠిన నిబంధనలతో విడుదల చేసిన సర్క్యులర్ ను యాజమాన్యం సవరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. అధికారులు ఐదు సంవత్సరాలు నుంచి ఒక ఏరియాలో పని చేయకూడదనే నిబంధనలను 10 సంవత్సరాలకు పెంచడం కొంతమంది అధికారుల అవినీతి పెరిగిపోయే ప్రమాదం ఉన్నదని, యాజమాన్యం ఇప్పటివరకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న వారిని పరిశీలించి నిర్ణయం తీసుకోకుండానే కొత్తగా కార్మికులకు మాత్రం నాలుగు సంవత్సరాలు నుంచి పని చేయకూడదంటూ ట్రాన్స్ఫర్ చేయడం వలన పరోక్షంగా అధికారులకు మరియు పైరవీకారులకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నదని, దీనివలన ఆయా శాఖల్లో కొత్తగా వచ్చే వారు పనులు నేర్చుకోవడానికి సమయం పట్టడం వలన పెండింగ్లో పడే అవకాశం ఉన్నదని, కావున పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం అన్ని మాతోనే మాట్లాడాలని చెబుతున్న గుర్తింపు సంఘం ఇలాంటి కఠిన నిబంధనలతో కూడిన సర్క్యులర్లను స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించేంతవరకు ఈ సర్క్యులర్



ఎందుకు ఆపు చేయించలేకపోయారని, దీనివలన తాజాగా భూపాలపల్లిలో దాదాపు 20 మందికి పైగా క్లరికల్ స్టాఫ్ ట్రాన్స్ఫర్లను ఆపాలన్నా రు. అంతేకాకుండా నైని బ్లాక్ కు పెట్టుకోవాలని నోటీసు బోర్డులు వేస్తూ ఎవరు పెట్టుకోకుంటే జూనియర్లను పంపిస్తామని ఇబ్బంది పెట్టడం సరికాదని, ఇప్పటికే క్లరికల్, సెక్యూరిటీ, ఫిట్టర్, ఎలక్ట్రిషన్, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది తక్కువగా ఉన్నారని అవసరమైతే నైని బ్లాక్ కు వెళ్లే వారికోసం ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి తమ ఇష్టానుసారం ఉన్న వారిని పంపించాలని రాజయ్య కోరారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో దాసరి జనార్ధన్ ఆధ్వరంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ నీరెటి రాజన్న మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా జూలై 9న జరగబోయే అఖిల భారత సమ్మె విజయవంతం కొరకై సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ .నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జూలై 9న జరగబోయే సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణ. కనీస వేతనాలు 30, వేలు పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై.



సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె అని అన్నారు. ఈ సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా సంవత్సరానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ప్రలోభాలు పలికి ప్రజల ఓట్లు తీసుకొని గద్దెక్కి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఉన్నా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూగత 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి పాలనల్లో దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు కోలిండియాలోని బొగ్గు గనులను అదేవిధంగా విమానాశ్రయాలను, రైల్వేలు, ఎల్ఐసి, ఓడరేవులను అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను సంపూర్ణంగా బహుళ జాతి కంపెనీలకు బడా పెట్టుబడి దారులకు గుజరాతీలైన ఆదాని అంబానీలకు గుత్తదిపత్యంగా అప్పగిస్తూ, దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గాన్ని రోడ్డుమీద పడేస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసనగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోసం సంఘటిత సంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని టి ఎస్ యూఎస్ కార్మిక సంఘం కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నాం. ఈ సమావేశంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులుసమ్మి రాజయ్య, వెంగళ కనకయ్య, గోడిసెల శ్రీహరి, కాసర్ల ప్రసాద్ రెడ్డి, ఎం.ఎఫ్ బేగ్, పిచంద్రశేఖర్, నామాల శ్రీనివాస్, బీరన్న, రాళ్ల బండి బాబు. తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ జిల్లా భూపాలపల్లి కెమిస్ట్ !!డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు చెల్పూరు లో జరిగినవి. ఈయొక్క ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా తౌటం ప్రభాకర్ (భూపాలపల్లి) అధ్యక్షుడుగా వంగర శ్రీనివాస్ (భూపాలపల్లి), జనరల్ సెక్రటరీగా పీచర రామకృష్ణ రావు (గారెపెల్లి), కోశాధికారిగా బండారి రమేష్ (భూపాలపల్లి) 2025 నుండి 2028 వరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగాయి. ఈయొక్క ఎన్నికలకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ , వరంగల్ జిల్లా అధ్యక్షులు మృత్యుంజయరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎం వినోద్ , ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ కె. రాజేందర్, అన్ని మండలాలకు సంబంధించిన మెడికల్ షాప్ యజమానుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.



## అంగడి బజార్ లో త్రాగునీటి బోరుకు మరమ్మతులు

**తోట జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీలోని అంగడి బజార్ లో బోరు మోటర్ చెడిపోయి నీటికీ ఇబ్బంది కావడంతో ఆ కాలనీలోని ప్రజలు మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్దన్ కి విన్నవించుకోవడంతో వెంటనే స్పందించిన తోట జనార్దన్ కొత్త బోరు మోటర్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ..కొత్త బోరు మోటర్ ఇప్పించి నీటి సమస్యలను తీర్చినందుకు ఆ కాలనీవాసులు తోట జనార్దన్ కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కాటారం మండలం ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, కాలనీవాసులు తక్కలపల్లి చలపతిరావు, బొంతల బొంద్యాలు, తిరుపతి రెడ్డి, బట్టి రతన్ సింగ్, చీర్ల తిరుపతిరెడ్డి, బొంతల రవీందర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.




## ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయండి

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంటింటికి ప్రచారం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయం నందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని నేలకొండపల్లి గ్రామం కు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు కలిసి పలు సమస్యలను విన్నవించారు. అలాగే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూడాలని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు గుండా బ్రహ్మం, కొండపాల రాంబాబు, కుక్కల హనుమంతరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య చిట్టెం శెట్టి వెంకటేష్, కైలాసపు వెంకటేష్, ఆత్కూరి గోవిందుతదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారుల సంఘం నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడుగా ఉపేందర్ ఎన్నిక

నేలకొండపల్లి జూన్ 22 ప్రభాతవార్త:



నేలకొండపల్లి మండల గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడిగా భైరవుని పల్లి గ్రామం కు చెందిన మల్లెబోయిన ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని రామకృష్ణ పంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం మహాసభ జరిగింది. ఈ సభలో నూతన మండల కమిటీ అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్ కు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ నియామక పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా మల్లెబోయిన ఉపేందర్ మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకం తో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని ఆయన చెప్పారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వేంకటనర్సయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్, యాదవ్ సంఘం జిల్లా, మండల నాయకులు మేకల నాగేశ్వరరావు, మల్లెబోయిన శ్రీనివాస్ రావు, మన్నె కృష్ణారావు, చిలకల భుషయ్య, బుర్ర నాగభూషణం, కోటయ్యా, నేతుల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# "స్ఫూర్తినిచ్చిన సండే బ్రిక్స్ ఛాలెంజ్" - ఐక్యతతో విజయవంతం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జూన్ 22 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్" విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువ తవారి ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్‌గా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గుర్తించారు. ఈ సెషన్ ప్రారంభానికి ముందే పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్లాన్ చేయడమైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి. ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక దీశిలీ/ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో" సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సీఎస్ఈబీ నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ టీ షర్టు, క్యాప్‌లు కలెక్టర్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు.

**- కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్‌షాప్‌లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు...**

రెండవ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి గారు వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు.




వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్ గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు. అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, దీళిదీతి, మెప్మా బృందాలు,



మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు మరియు స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.

# ఆకాశన్నంటుతున్న 'ప్రైవేట్' ఫీజులు...




**- పుస్తకాలు, యూనీఫాం, స్టేషనరీ అంతా అక్కడే కొనాలి**

**- ఖచ్చితంగా కొనాలనే నిబంధన విధిస్తున్న యాజమాన్యాలు**

**- చేసేదేమీ లేక కొనుగోలు చేస్తున్న తల్లిదండ్రులు**

**- ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకే విక్రయాలు**

**- ఏడాదికేడాది పెరుగుతున్న స్కూల్ ఫీజులు**

**- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

కొత్తగూడెం టౌన్, జూన్ 22 – ప్రభాతవార్త:

"హలో.. ఏవండి బాగున్నారా... మీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు.. మా బాబు అయితే ఇంటర్నేషనల్ స్కూల్‌లో చేర్పించాం... అక్కడ స్కూల్‌లో డిజిటల్ క్లాసులు, ఏసీ రూములు అంతా కలిపి ఏడాదికి లక్ష కడుతున్నాం..." మరీ మీ పిల్లలను ఎక్కడ చేర్పించారు... అంటూ గొప్పలు చెప్పుకునే రోజులు పోయాయి... ఇలా చాలా మంది పేరెంట్స్ గొప్పలకు పోయి అప్పులు చేసి తిప్పలు పడక తప్పడం లేదు. ఎందుకంటే ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలతో పాటు పాఠశాలల ఫీజులు కూడా ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నాయి. ఇదేమిటని అడిగితే మీ పిల్లలు తరగతులు పెరుగుతున్నారు కదా... అందుకే ఫీజులు కూడా పెరుగుతాయి అంటూ చెప్తున్నారు. ఇవే కాకుండా క్లాసులతో పాటు అధనంగా ఐఐటీ, ఒలంపియాడ్, ఇలా కాంపిటేటీవ్‌కు సంబంధించిన క్లాసులు కూడా నిర్వహిస్తున్నాం.. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది... అంటూ యాజమాన్యాలు అధనంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అందరూ పిల్లలు చదువుతుంటే తమ పిల్లల్ని పంపకపోతే నామోసిగా ఉంటుందని భావించి మధ్యతరగతి ప్రజలు పంపిస్తున్నారు. తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా చేసుకున్న యాజమాన్యాలు ఫీజుల మోతతో నడ్డి విరుస్తున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ప్రైవేట్ యాజమాన్యాల ఫీజుల వసూళ్ల పెనుభారంగా మారుతోందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు...

**- ఆకాశన్నంటుతున్న 'ప్రైవేట్' ఫీజులు...**

ప్రస్తుతం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులు ఆకాశన్నంటుతున్నాయి. నర్సరీ నుంచి ఎల్‌కేజీ, యూకేజీ చదివే పిల్లలకు ఎంత కాదనుకున్నా రూ.30 వేల వరకు వసూలు ఖర్చు అవుతుందన్నంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల పుస్తకాలే ఎంత కాదనుకున్నా రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అవుతుంది. ఆ పిల్లలకు అవసరం లేకపోయినా వారు అమ్మే అన్ని రకాల పుస్తకాలు ఖచ్చితంగా తీసుకోవాలి. లేకపోతే పిల్లల్ని ఇంటికి పంపించేస్తారు. బ్యాగులు, షూస్, యూనీఫాం, పుస్తకాలు కలిసి మరో రూ.10 వేలు అధనంగా భారం పడుతుంది. దీనికి తోడు పిల్లలకు ఎక్స్‌ట్రా కరిక్యూలం యాక్టివిటీస్ అంటూ మరో రూ.5 వేల వరకు ఏడాదిలో వసూలు చేయడం పరిపాటిగా మారిందని తల్లిదండ్రులు చెప్తున్నారు. అయితే 1 నుంచి పదో తరగతికి వెళ్లే లోపే ఒక్కో పిల్లవాడికి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మీ పిల్లలకు ఏసీ తరగతి గదులు, డిజిటల్ క్లాస్‌రూం, కంప్యూటర్ నేర్పిస్తాం, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ క్లాసులు ఉంటాయని చెప్పి చిన్నపిల్లలపై మోయలేని భారం మోపుతున్నారు.

**- ఏడాదికేడాది పెరుగుతున్న స్కూల్ ఫీజులు**

గత ఏడాది ఉన్న ఫీజులు ఈ ఏడాదికి వచ్చే సరికి ఎంత కాదనుకున్నా రెండు మూడు వేలు పెంచుతున్నారు. ఇదేమిటని అడిగితే పిల్లలు తరగతి అప్‌గ్రేడ్ అయితే ఖచ్చితంగా ఫీజులు పెరుగుతాయని పాఠశాల యాజమాన్యాలు చెప్పుకొస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో అయితే యూనీఫాం లేకపోయినా, టై, బెల్టు, షూస్ వేసుకోకపోయినా బయటనే నిలబెట్టి పనీష్‌మెంట్ ఇస్తున్నారంటూ తల్లిదండ్రులు చెప్తున్నారు. ఆలస్యంగా వెళ్లినా, గైర్హాజరైనా దానికి కూడా ఫీజులు వసూలు చేస్తున్నారంటూ మధ్యతరగతి, సామాన్య ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఫీజుల దోపిడీని అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండల స్థాయిలో ఉన్న విద్యాధికారులు తమ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలను తనిఖీలు చేస్తే అక్కడ ఏం జరుగుతోంద, అసలు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో అన్న విషయాలు బయటపడతాయని పలువురు చెప్తున్నారు.,

**- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

నిత్యం పరిశీలనలు చేసి ఎక్కడా ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరిగేలా, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత నుంచి విముక్తి కలిగించేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అసలు కొన్ని పాఠశాలలకు అనుమతులు లేకపోయినా కానీ తరగతులు నిర్వహిస్తూ వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం క్రీడా ప్రాంగణం, విశాలమైన తరగతి గదులు లేకపోయిన ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నా కానీ అధికారులు నోరు మెదపడం లేదని ప్రజలు అధికారుల తీరును ఎండగడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల మోతను నియంత్రించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.